నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
బుధవారం | 07 ఆగస్టు 2024 | www.navatelangana.com

పటాన్‌చెరు జాతీయ రహదారిపై ఫ్లై ఓవర్‌ను నిర్మించాలి

రోడ్లు భవనాల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ గణపతిరెడ్డికి ఎమ్మెల్యే వినతి



నవతెలంగాణ-పటాన్‌చెరు

మియాపూర్ నుంచి సంగారెడ్డి వరకు చేపట్టనున్న జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పట్టణంలోని జాతీయ రహదారిపై ఫ్లై ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ గణపతిరెడ్డికి విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పటాన్‌చెరు డివిజన్ పరిధిలో చేపడుతున్న జాతీయ రహదారి విస్తరణ పనుల మూలంగా పెద్దమొత్తంలో వ్యాపార, వాణిజ్య సంస్థల భవనాలు తొలగించాల్సిన పరిస్థితి వస్తున్నదన్నారు. ఇందుకు ప్రత్యామ్నా యంగా ఎవరికీ ఇబ్బంది కలగకుండా పటాన్‌చెరు మీదుగా ఫ్లై ఓవర్ ను నిర్మించాలని కోరారు. స్పందించిన చీఫ్ ఇంజనీర్ గణపతిరెడ్డి.. త్వరలోనే పటాన్‌చెరు పట్టణంలో పర్యటించి, నివేదిక రూపొందించి జాతీయ రహదారి సంస్థ విభాగానికి అందించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

'స్వచ్ఛదనం-పచ్చదనం'లో అందరూ పాల్గొనాలి



నవతెలంగాణ-న్యాల్‌కల్

'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, యువజన సంఘాలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని డీఎల్పీఓ అమృత అన్నారు. మంగళవారం మండలంలోని రుక్మాపూర్, రామ తీర్థం, న్యాల్‌కల్ పంచాయతీలను డీఎల్పీఓ ఆకస్మికంగా సందర్శించి పలు రికార్డులను, పల్లె ప్రకృతి వనాలను పరిశీలించారు. అనంతరం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. గ్రామాల పరిశుభ్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. కాబట్టి ప్రతీ ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే గ్రామాల్లో సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలను అప్రమత్తత చేయాలని పంచాయతీ సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో సురేష్ కుమార్, పంచాయతీ సెక్రెటరీ ధనరాజ్, కృష్ణ ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యాయులు మైబూబ్ తదితరులున్నారు.

జిన్నారం ఠాణాను తనిఖీ చేసిన అడిషనల్ ఎస్పీ



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను జిల్లా అడిషనల్ ఎస్పీ సంజీవ రావు మంగళవారం తనిఖీ చేశారు. స్థానిక సీఐ సుధీర్ కుమార్, ఎస్సై నాగలక్ష్మి పోలీసు బృందంతో తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణకు సంబంధించిన పోలీస్ స్టేషన్ ఆవరణను క్షుణ్ణంగా పరిశీలించారు. వనమహోత్సవం నేపథ్యంలో పచ్చదనంలో భాగంగా స్థానిక పోలీసు బృందంతో కలిసి మొక్కలు నాటారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు పచ్చదనంతో ఆహ్లాదకరంగా ఉండేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుధీర్ కుమార్, జిన్నారం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ నాగలక్ష్మి స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రూ.15 కోట్లతో అమీన్‌పూర్ నుంచి వాణినగర్ రహదారి నిర్మాణ పనులు



నవతెలంగాణ-అమీన్‌పూర్

రూ.15 కోట్ల నిధులతో అమీన్పూర్ నుంచి వాణినగర్ వరకు నూతన రహదారి విస్తరణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని అమీన్పూర్ మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండు రంగారెడ్డి తెలిపారు. మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డితో కలిసి నిర్మాణ పనులను మంగళవారం పరిశీలించారు. రహదారి నిర్మాణం పూర్తయితే.. అమీన్పూర్ నుండి వాణి నగర్ మీదుగా ఆర్టీసీ కాలనీ, పీజీఆర్ కాలనీ, మాధవపూర్ హిల్స్ తదితర కాలనీలకు నేరుగా రహదారి సౌకర్యం ఏర్పాటు అవుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కల్పన ఉపేందర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు, సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

'స్వచ్ఛదనం-పచ్చదనం'లో మొక్కలు నాటిన నాయకులు



నవతెలంగాణ-గుమ్మడిదల

మండల పరిధిలోని అన్నారం గ్రామంలో స్వచ్ఛదనం-పచ్చదనం అనే కార్యక్రమంలో రెండో రోజైన మంగళ వారం మొక్కలు నాటారు. మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు మద్ది ప్రతాప్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకులు తుపాకుల రాజు, సంగం శేఖర్ గౌడ్, దర్గా బిక్షపతితో పాటు అన్నారం పంచాయతీ పరిధిలో తాజా మాజీ పాలకవర్గ మహిళ వార్డు సభ్యులు మండల ఎంపీడీవో ఉమాదేవితో పాటు తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంగీత తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి కోసం రూ.30 వేల విరాళం



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం జోగిపేట మిత్ర పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో సంఘం సభ్యులు యూఎస్ఏ కు చెందిన మురళీధర్ రూ.30వేల విరాళం అందజేశారు. స్థానిక పాఠశాల ఆవరణలో నగదును మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆగస్టు 15వ తేదీన పాఠశాలలో టాపర్లకు గోల్డ్ మెడల్స్, సిల్వర్ మెడల్స్ తో పాటు నగదు పురస్కారం అందించినట్లు మిత్ర బృం దం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆర్డీఓ పాండు, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, మిత్ర పూర్వ విద్యార్థుల సంఘము అధ్యక్షుడు డా. ఆకుల వెంకటేశం, అల్లే శ్రీకాంత్, సార శ్రీధర్, రాజగుప్తా, ఉపాధ్యాయులు ఏ. మాణయ్య నరోత్తం కుమార్, శ్రీనాథరావు, వీబీ శ్రీనివాస్, జి .అనిల్ కుమార్ పాల్గొన్నారు.

దుర్గ భవాని ఆలయం వరకు రోడ్డు వేయండి



నవతెలంగాణ-పుల్కల్

పుల్కల్ మండల పరిధిలోని రాయపాడు గ్రామంలో ఉన్న దుర్గా భవాని ఆలయానికి వెళ్లాలంటే రోడ్డు సరిగ్గా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని.. వెంటనే ఆ రోడ్డును వేయాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు రాయపాడు గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ఇటీవల ఆషాడ మాసంలో బోనాలు సమర్పించడానికి వెళ్లినప్పుడు నానా అవస్థలు పడాల్సి వచ్చిందని వాపోయారు. ఇప్పటికైనా మంత్రి స్పందించి రోడ్డు సమస్యను పరిష్కరించాలనిమాజీ సర్పంచ్ జయమ్మ నర్సింలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాకలి వెంకటేశం, మాజీ సర్పంచ్ రవీందర్ కోరారు. శ్రావణమాసం మొదలైందని కాబట్టి ఇప్పుడు కూడా బోనాల జాతర ఉంటుందన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా దుర్గ భవాని ఆలయం వరకు రోడ్డు వేయాలని వారు మంత్రికి విజ్ఞప్తి చేశారు. అలాగే తమ గ్రామాభివృద్ధి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మాణిక్యం అమరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మిషన్ భగీరథ పేరుతో రోడ్లన్నీ ధ్వంసం



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారంలోని ప్రధాన రోడ్లు అన్నీ గుంతలు, గోతులతో అధ్వాన్నంగా తయారయ్యాయని బొల్లారం మున్సిపల్ బీజేపీ టౌన్ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆరోపించారు. ప్రధాన రోడ్లల్లో ఆయన మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బొల్లారంలో మిషన్ భగీరథ పేరుతో రోడ్లు అన్నీ తవ్వేశారన్నారు. గోతులు, గుంతల కారణంగా వాహనాలు పాడైపోతున్నాయన్నారు. చాలీచాలని జీతాలతో బతకలేక ఇబ్బందులు పడుతున్న ప్రజలకు.. ఈ వాహన మరమ్మతులు మరింత భారంగా మారుతున్నాయన్నారు. బొల్లారం లో సుమారు 50 వరకు రెడీమిక్స్ కంపెనీలు ఉన్నాయని.. ఆయా కంపెనీల్లో వేచ్చే వేస్టేజీ గురించి యాజమాన్యంతో మాట్లాడి.. ఆ వేస్టేజీతో గుంతలు నింపాలన్నారు. ఇప్పటికైనా స్పందించాలని.. లేని యెడల బీజేపీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసనగా ధర్నా చేస్తామని హెచ్చరించారు.

అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో సామూహిక శ్రీమంతం



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ పట్టణంలోని అంగన్వాడీ కేంద్రాల్లో గర్భవతులకు టీచర్లు మంగళవారం సామూహిక శ్రీమంతం చేయించారు. అలాగే టీచర్లు, ఆయాలు ఉద్యోగ విరమణ చేశారు. ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్వైజర్, అంగన్వాడి టీచర్లు అనురాధ, నాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్‌టీఎల్ తగ్గించాలని కాజిపల్లి గ్రామస్తుల డిమాండ్

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని కాజిపల్లి పారిశ్రామిక వాడకు చెందిన స్థానికులు, నాయకులు, యువకులు మంగళవారం ప్రత్యేకంగా సమావేశమై గండిచెరువును సందర్శించారు. ప్రధానంగా ఎఫ్‌టిఎల్‌ను తగ్గించాలని డిమాండ్ చేశారు. కాజిపల్లి ప్రాంతం కాలుష్యమయంగా మారుతోందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. అంతకుముందు కాజీపల్లి గ్రామంలోనీ గాంధీ విగ్రహం వద్ద గ్రామస్తులంత మూకుమ్మడిగా సమావేశమై గ్రామానికి సంబంధించిన వివరాలు, వివిధ అంశాలు, సమస్యలను చర్చించి సమస్యల పరిష్కార నిమిత్తం జిల్లా అధికార యంత్రాంగానికి మెమొరండాలు ఇవ్వాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో కాజిపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచులు చిట్ల సత్యనారాయణ, ఆకుల నవీన్ , మాజీ ఎంపీటీసీ ఆకుల భార్గవ్, కాజిపల్లి జేపీసీ కమిటీ చైర్మెన్ దండే రమాకాంత్ బృందం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సమస్యల్లేకుండా చర్యలు

- గురుకుల పాఠశాలలో ప్లాంటేషన్
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

నవతెలంగాణ-జోగిపేట

విద్యార్థులు ఎటువంటి సమస్యలు పడకుండా చర్యలు తీసుకుంటానని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. అందోల్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కస్తూరిబా గాంధీ విద్యాలయం, మహిళా పాలిటెక్నిక్ కళాశాలను మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. గురుకుల పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం భోజనశాలను పరిశీలించారు. భోజనశాలలో మరమ్మతులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేస్తానని, ఆడిటోరియం నిర్మిస్తానని వారికి హామీ ఇచ్చారు. మెస్ చార్జీలు పెంచాలని, వాటరు సమస్య పరిష్కరించాలని, డ్రైనేజీ సమస్య లను విద్యార్థులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే వాటిని పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. గురుకుల, కేజీబీవీ, పాలిటెక్నిక్ కళాశాలలో నెలకొన్న సమస్యల ఎస్టిమేషన్స్ తనకు పంపించాలని ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్సిని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యాభివృద్ధికి అనేక నిధులు విడుదల చేస్తుందని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశా లల బలోపేతానికి చర్యలు



తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.

చిరు వ్యాపారుల వినతి..

జోగిపేట పట్టణంలోని చిరువ్యాపారులు మంత్రి దామోదర్ రాజనర్సింహకు వినతి పత్రం సమర్పించారు. తమ నుంచి కొందరు అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మంత్రికి చిరువ్యాపారులు వినతిపత్రం అందజేశారు. జీవనోపాధికి కృషి చేయాలని, వ్యాపారాలు చేసుకోవడానికి రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో...

ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్న వాసవి మాత మండల పారాయణ పూజ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. జోగిపేట ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రిని శాలువా పూలమాలతో ఘనంగా సత్కరి ంచారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఆర్డీవో కార్యాలయంలో మొక్కలు నాటిన మంత్రి..

జోగిపేట ఆర్డీవో కార్యాలయంలో వన మహోత్సవంలో భాగంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మొక్క లు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటిసంరక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమాల్లో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, ఆర్డీవో పాండు, ఉప తహసీల్దార్ మధుకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్, కౌన్సిలర్లు ఆకుల చిట్టిబాబు, పటోళ్ల రేఖా ప్రవీణ్, రంగ సురేష్, దాకూరి శంకర్, హరికృష్ణ గౌడ్, కమిషనర్ తిరుపతి, కాంగ్రెస్ నాయకులు శివరాజ్, శరత్ బాబు, చిట్యాల మధు, సందీప్ గౌడ్, చింతకుంట శివ, ప్రభాకర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, రాజి రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, డాకూరి శ్రీనివాస్, పెండ్యాల రాములు, సత్యం, అశోక్, లక్ష్మణ్, ప్రిన్సిపల్ డాక్టర్ సద్గుణ గ్రేస్, లెక్చరర్లు డిబి. సతీష్, సునీత తదితరులు పాల్గొన్నారు.



సొంతగూటికి చేరిన రాపర్తి మాజీ సర్పంచ్

నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని రాపర్తి తాజా మాజీ సర్పంచ్ ఎం.శ్రావణ్ కుమార్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో తిరిగి బీఆర్ఎస్‌లో చేరారు. గెలుపు ఓటమిలతో సంబంధం లేకుండా నిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న భూపాల్ రెడ్డి తీరు నచ్చి తిరిగి బీఆర్ఎస్‌లోకి వచ్చినట్టు శ్రావణ్ తెలిపారు. ఆయనతోపాటు 100 మంది కార్యకర్తలు, నాయకులు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి పార్టీ కండువాలను కప్పి భూపాల్‌రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల తాజా మాజీ జెడ్పీటీసీ నరసింహారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు కృష్ణమూర్తి, గ్రామ నాయకులు పరందములు, లక్ష్మయ్య, సాయిలు, సంగమేశ్వర్, అంజయ్య పాల్గొన్నారు.

రక్షిత మంచినీటిని ప్రజలకు అందించాలి

- ఆర్కియాలజీ శాఖ డైరెక్టర్ భారతి హోలికేరి

నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం ఐదు రోజులపాటుజరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ, రక్షిత మంచి నీటిని అందించి ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించేలా తాగునీటి సరఫరా వ్యవస్థను మరింతగా మెరుగుపర్చాలని రాష్ట్ర ఆర్కియాలజీ శాఖ డైరెక్టర్ భారతి హోలికేరి అన్నారు. సంగారెడ్డి పట్టణం 32 వార్డులో మంగళవారం నిర్వహించిన 'స్వచ్ఛదనం -పచ్చదనం' కార్యక్రమంలో భాగంగా.. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరుతో కలిసి జిల్లా ప్రత్యేకాధికారిణిగా భారతి హోలికేరి పరిశీలించారు. సంగారెడ్డి మున్సిపాల్టీ పరిధిలోని 32వ వార్డులో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి కలసి మంచి నీటి ట్యాంక్‌ను పరిశీలించారు. నీటి ట్యాంక్ ను ఎన్ని రోజులకు శుభ్రం చేస్తున్నారు.. నీటిని టెస్టుటింగ్ చేస్తున్నారా అని, మున్సిపల్ అధికారులను అడిగి తెలుసు కున్నారు. ప్రతీ ఒక్కరూ తమ ఇల్లు పరిశుభ్రంగా ఉంటే సరిపోతుందని.. ఇంట్లో చెత్త ఎక్కడ వేసినా ఏమీ కాదని భావించి



చెత్తను మున్సిపల్ వాహనాల్లో కాకుండా ఆరు బయట వేస్తున్నారన్నారు. దాంతో దోమలు వ్యాపించి చికెన్‌గున్యా, డెంగ్యూ, మలేరియా లాంటి అనేకరకాల సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయన్నారు. కాబట్టి ఆరుబయట చెత్త వేయకుండా మున్సిపల్, గ్రామపంచాయతీ చెత్త సేకరణ వాహనాలల్లో మాత్రమే చెత్తను వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్, జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబా, విజేందర్‌రెడ్డి 32వ వార్డు కౌన్సెలర్ రామప్ప, మున్సిపల్ కమీషనర్ సురేష్ పవర్, మునిసిపల్ డిఈ, ఇంతియాజ్, అధికారులు తదితరులు పాల్గొన్నరు.

అయ్యో పాపం పసివాళ్ళు..

పటాన్‌చెరు బస్టాండ్‌లో మూడేండ్ల బాలుడు, ఏడాది పాపను వదిలేసిన గుర్తుతెలియని వ్యక్తులు

- అక్కున చేర్చుకున్న ఆర్టీసీ సెక్యూరిటీ సిబ్బంది
- చైల్డ్ వెల్ఫేర్ అధికారులకు అప్పజెప్పిన పోలీసులు

నవతెలంగాణ-పటాన్‌చెరు

నవమాసాలు మోసి జన్మనిచ్చిన తల్లిదండ్రులే.. కన్న బంధాన్ని పక్కనపెట్టి పసివాళ్ల అని కూడా చూడకుండా మూడేండ్ల బాలుడు, ఏడాది పాపను బస్టాండ్‌లో వదిలేసి వెళ్లారు. ఈ హృదయ విదారకర ఘటన సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో బస్టాండ్‌లో జరిగింది. సీఐ ప్రవీణ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం సాయంత్రం పటాన్‌చెరు బస్టాండ్‌లో మూడేండ్ల బాలుడు, ఏడాది పాప ను గుర్తు తెలియని వ్యక్తులు పటాన్‌చెరు బస్టాండ్‌లో వదిలేసి వెళ్లారు. కాగా బస్టాండ్‌లో అనాథలుగా తిరుగుతున్న ఆ చిన్నారులను బస్టాండ్ సెక్యూరిటీ, సిబ్బంది గమనించి





దగ్గరకు తీశారు. ఎవరైనా వస్తారేమో చూడగా ఎవరు రాకపోయేసరికి మంగళవారం పటాన్‌చెరు పోలీసులకు అప్పజెప్పారు. సీఐ ప్రవీణ్‌రెడ్డి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ అధికారులకు సమాచారం ఇవ్వగా చైల్డ్ వెల్ఫేర్ కార్యాలయానికి తరలించారు. ఇద్దరు చిన్నారులను ఖర్కశంగా బస్టాండులో అనాథలుగా వదిలేసిన ఆ చిన్నారులను చూసిన వారంతా అయ్యో పాపం అంటూ బాధపడ్డారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-కల్హేర్

లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను వారి ఇండ్ల వద్దకు స్వయంగా వెళ్లి మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి మంగళవారం పంపిణీ చేశారు. మండలంలోని రాపర్తి గ్రామానికి చెందిన బాలయ్యకు రూ. 19,000, మీర్ఖాన్‌పేట గ్రామానికి నీరుడి మానెమ్మకు రూ. 27,000 మంజూరు కాగా.. సంబంధిత చెక్కులను భూపాల్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన నియోజకవర్గంలో వేల సంఖ్యలో కుటుంబాలకు సీఎంఆర్ చెక్కులను స్వయంగా ఇంటింటికి తిరుగుతూ అందజేసినట్టు చెప్పారు. ఆర్థికంగా వెనుకబడిన నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కాబట్టి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నింటినీ మంజూరు చేయాలన్నారు. అనంతరం రాపర్తి మాజీ సర్పంచ్ శ్రావణ్



కుమార్, పేట ఉప సర్పంచ్ రాజు మాజీ ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నరసింహారెడ్డి, తాజా మాజీ సర్పంచులు శ్రావణ్ కుమార్, కిష్టారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ శివరాంపల్లి రాజు, మండల ఎ ార్టీ యూత్ ఉపాధ్యక్షులు నాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

గద్దర్ పాటతోనే ఉద్యమ స్ఫూర్తి

- గద్దర్ ఆశయాలతో ముందుకు పోదాం
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సీపీఐ జాతీయ కార్యదర్శి చాడ వెంకటరెడ్డి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్ 85

గద్దర్ పాటతోని ప్రజలలో ఉద్యమ స్ఫూర్తిని తీసుకువచ్చి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి చైతన్యం తీసుకువచ్చారని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సీపీఐ జాతీయ కార్యదర్శి చాడ వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం హుస్నాబాద్ పట్టణంలోని స్థూపం వద్ద ఆసియా ఖండంలోనే రెండవ అతిపెద్ద అమరవీరుల స్థూపానికి, ప్రజా అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు భూమి కోసం, భుక్తి కోసం విముక్తి కోసం పోరాటం జరిగితే మలిదశ తెలంగాణ ఉద్యమంలో నీళ్లు, నిధులు, నియామకాల కోసం పోరాటాలు జరిగాయన్నారు. భూమి లేని పేదలకు నిరుపేదలకు భూమి రావాలి, బలహీన వర్గాలకు న్యాయం జరగాలనే గద్దర్ అన్న ఆశయ సాధన ఆశయాలను ముందుకు తీసుకెళ్దామన్నారు. 34 సంవత్సరాల క్రితం ఈ స్థూపం నిర్మాణం జరిగిందని, ఈ స్థూపం నిర్మాణానికి గద్దర్ తన పాత్ర పోషించారన్నారు.



ఆనాడు గన్ పట్టి పోరాటం జరిపిన పరిస్థితి ఈరోజు ప్రజాస్వామికంగా ఓటు ఆయుధంగా భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి జరుగుతున్న పోరాటమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మనం ఆకాంక్షించినట్లుగా ప్రజాస్వామ్యం వస్తుందని, ప్రజలు స్వేచ్ఛగా ఉంటారని అనుకున్నాం. 10 సంవత్సరాల్లో మన గొంతు మనం వినిపించలేని నియంతృత్వానికి ప్రజలు మార్పు కోరుకొని ప్రజా పాలన తెచ్చుకున్నారన్నారు. ఏ తుపాకీ పట్టి అన్యాయాన్ని ఎదిరించాలనుకున్న గద్దర్‌కు ప్రభుత్వం తుపాకీ లాంచనలతో అంత్యక్రియలు చేసిందన్నారు. ప్రభుత్వాలు మాత్రం ప్రజలకు అందుబాటులో ఉంటేనే మనుగడ కొనసాగిస్తాయన్నారు. భారత రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడుతుందని, బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా కవులు , గాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సంగారెడ్డి పట్టణ ఎస్సై నర్సింహులు సూచించారు. సంగారెడ్డి నారాయణ ఉన్నత పాఠశాలలో క్యాబినెట్ ప్రమాణస్వీకా కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. నారాయణ పాఠశాలలో ప్రతీయేడు విద్యార్థులతో ఎన్నికలు నిర్వహిస్తామని పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్సై నర్సింహులు మాట్లాడుతూ.. విద్యార్థులకు నాయకత్వం లక్షణాలు పెంపొందించడానికి కోసం నారాయణ స్కూల్ చేస్తున్న కృషిని అభినందించారు. చదువుతోపాటు అన్ని రంగాల్లో విద్యార్థులు ముందు ండాలన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాల జూన్ ఏజీఎం వల్లి కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్ ఏడి అశోక్ రాజ్ కోఆర్డినేటర్ కనకరాజ్ రాధిక వనిత బిపి తేజస్వి ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వయనాడ్ వరద బాధితుల కోసం విరాళాల సేకరణ



నవతెలంగాణ-పటాన్‌చెరు, కల్హేర్

ప్రకృతి వైప రీత్యాలతో సర్వం కోల్పోయిన కేరళలోని వయనాడ్ ప్రజలకు మనమంతా అండగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇస్నాపూర్‌లో, సీఐటీయూ ఆధ్వర్యంలో నిజాంపేట మండల కేంద్రంలో మంగళవారం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు పి.పాండు రంగారెడ్డి, సీఐటీయూ డివిజన్ కన్వీనర్ నల్లవల్లి రమేష్‌లు వేర్వేరుగా మాట్లాడుతూ.. వయనాడ్‌లో ప్రకృతి వైప రీత్యా లతో



ప్రజలు సర్వం కోల్పోయారన్నారు. 3 గ్రామాలు పూర్తి గా వరద బీభత్సానికి కొట్టుకుపోయాయన్నారు. దాదాపు 500 మంది మృత్యువాత పడ్డారన్నారు. ఇంకా జాడ తెలి యక వేలాదిమంది వున్నారన్నారు. అందుకోసం సీపీఐ(ఎం), సీఐటీయూ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించి వయనాడ్ ప్రజలకు అందించనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమాల్లో సీపీఐ(ఎం) నాయకులు బి నాగేశ్వరరావు, గంగాధర్, ఆంజనేయులు, మూర్తి, విష్ణు, సీఐటీయూ నాయకులు సతీష్, పీహెచ్సి వర్కర్స్ పాల్గొన్నారు.

ఆటో బోల్తా.. ఇద్దరు మృతి

నవతెలంగాణ-హత్నూర

మండలంలోని తుర్కల ఖానాపూర్ శివారులో ఆటో బోల్తా పడి ఆటో డ్రైవర్‌తో పాటు ఓ ప్యాసింజర్ మృతి చెందాడు. హత్నూర ఎస్సై సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం.. పటాన్ చెరువు మండలం పెద్దకంజర్ల గ్రామానికి చెందిన గొల్ల మల్లేశం(47) సోమవారం రాత్రి తన సొంత ఆటోను డ్రైవింగ్ చేసుకుంటూ తిమ్మాపూర్‌లోని బంధువుల ఇంటికి వెళ్లి.. తిరిగి సొంతింటికి బయల్దేరాడు. ఈ క్రమంలో హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామానికి చెందిన పెద్ద కటికే ఉస్మాన్(51) దౌల్తాబాద్‌లో ఆటో ఎక్కాడు. అయితే మల్లేశం అజాగ్రత్తగా ఆటో నడపడంతో తురకల ఖానాపూర్



శివారులో అదుపుతప్పి బోల్తా పడి రోడ్డు కిందకు పడిపోయింది. దాంతో ఆటోలో ఉన్న ఇద్దరికీ తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. ఆటో డ్రైవర్ భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టుఎస్ఐ తెలిపారు.

జీవితంలో స్వచ్ఛదనం పచ్చదనం భాగం చేసుకోవాలి

- ప్రభుత్వ భూములు ఎవరు కబ్జా చేసినా చర్యలు
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ప్రతి ఒక్కరూ తమ జీవితంలో స్వచ్ఛదనం పచ్చదనం ఒక భాగం చేసుకోవాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్త చెరువు వద్ద స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ మను చౌదరి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 9వ తేది వరకు రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛదనం పచ్చదనం చేపట్టిందన్నారు. మన ఇల్లు మన పరిసరాలు ఎలా పరిశుభ్రంగా ఉంచుకోవాలని భావిస్తామో, మనం నివసించే ప్రాంతాల్లో కూడా స్వచ్ఛ ధనం పచ్చదనం అలగే ఉండే విధంగా బాధ్యత తీసుకోవాలన్నారు. భవిష్యత్‌లో రాబోయే తరానికి ఎలాంటి పొరపాటు లేకుండా ఆరోగ్యంగా బతకడానికి చర్యలు తీసుకోవాలని ప్రతిజ్ఞ చేయాలన్నారు. రకరకాల వింత వ్యాధులు వస్తున్నాయని, మొక్కలు పెంచితే ఆరోగ్యమైన జీవితం గడుపుతారన్నారు. ప్రభుత్వం ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా ప్రజల సహకారం లేకుంటే



కార్యక్రమాలు విజయవంతం కావన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. మీ పుట్టిన రోజూ, పెళ్లి రోజు పెద్దల జ్ఞాపకాల రోజు మొక్కలు నాటుకోవాలన్నారు. కొత్త చెరువు ఎస్టిమేషన్ చేసి బ్రిడ్జి అభివృద్ధి చేసుకుందామన్నారు. ఎల్లమ్మ చెరువుకు రూ.3 కోట్లు కేటాయించామన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలని ఎన్నికల తర్వాత అభివృద్ధియే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు ఎవరు కబ్జా చేసినా పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. సంజయ్ గాంధీ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆరోజే చెప్పారని పేర్కొన్నారు. వికారాబాద్‌లో నిజాం హయంలోనే ఆరోగ్యకరమైన మొక్కలు నాటారు. అక్కడ ఏ రోగాలు రాకుండా ఆ గాలి మంచి ప్రభావాన్ని చూపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రామ్మూర్తి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి

నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

మెదక్ వెళ్లే విద్యార్థులకు బస్సు సౌకర్యాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని బూరుగుపల్లి అంబేద్కర్ చౌరస్తా వద్ద విద్యార్థులతో కలిసి మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి అజయ్ మాట్లాడుతూ గత వారం రోజులుగా విద్యార్థులకు సమయపాలన పాటించకుండా బస్సులు నడుపుతున్నారని ఆరోపించారు. మెదక్ డిపో నుంచి అన్ని విధాలుగా అన్ని బస్సులు ఉన్నప్పటికీ బురుగుపల్లి, వాడి, కొత్తపల్లి, రాజిపేట్ రూట్లలో మెదక్ నుంచి కామారెడ్డి రూట్లో బస్సులు అదనపు బస్సులు వేయాలని విజ్ఞప్తి చేశారు. గత వారం రోజుల నుంచి ఈ రూట్లో బస్సులు నడపాలని డిపో మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ వీరబాబుకి వినతి పత్రాలు ఇచ్చినా పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. విద్యార్థులు డిపో మేనేజర్ దగ్గరికి వెళ్లినా బస్సులు నడిపిస్తామని నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఆ రూట్లల్లో



బస్సులు లేకపోవడం వల్ల విద్యార్థులు ఫుట్ పాత్ పైన ప్రయాణిస్తున్నారన్నారు. మెదక్ డిపో మేనేజర్ అదనపు బస్సులను నడపాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఉన్న బస్ డిపో కార్యాలయాన్ని త్వరలో ముట్టడిస్తామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ టౌన్ బాధ్యులు రవిబాబు, అజయ్, శ్రీకాంత్ విద్యార్థులు పాల్గొన్నారు.

5వ వార్డులోని సమస్యలకు త్వరలోనే పరిష్కారం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



ఐడీఏబొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని అయిదో వార్డులో మున్సిపల్ కమిషనర్ మంగతాయారు, ఏఈ కిష్టయ్య, వివిధ శాఖలకు చెందిన అధికారులు మంగళవారం పర్యటించారు. పలు సమస్యలను కాలనీవాసులతో అడిగి తెలుసుకున్నారు. నీటి సమస్య, డ్రైనేజీ సమస్య, రోడ్ల సమస్యలతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నట్టు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. త్వరలో సమస్య లను సాధ్యమైనంత వరకు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు అబ్దుల్ బషీర్, కాలనీవాసులు పెద్దలు బాలయ్య, చిట్టి బాబు, దట్టి రాము, బక్క రాజు, రాంబాబు, మధు, సంతోష్, శీను, ప్రకాష్, నరేష్ అగర్వాల్, చిన్న అంజయ్య,చింటూ,రాజు,ఉపేందర్,మధు, నిరంజన్, నరేష్, కత్తుల హరి తదితరులు పాల్గొన్నారు.

కాకతీయ అర్బన్ బ్యాంక్ సంగారెడ్డి శాఖకు ప్రశంసా పత్రం

నవతెలంగాణ-సంగారెడ్డి



కాకతీయ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 25ఏండ్ల సిల్వర్ జూబ్లీ వేడుకలను బ్యాంక్ చైర్మెన్ నరహరిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాదులో ఘనంగా నిర్వహించారు. కాకతీయ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ అన్ని బ్రాంచ్‌ల కంటే.. సంగారెడ్డిలో నెలకొల్పిన మొదటి సంవత్సరంలోనే అత్యధికంగా 10.40 కోట్ల డిపాజిట్లు, ఏడు కోట్ల అప్పులు ఇచ్చి మొదటి స్థానంలో నిలిచినందుకు ప్రశంసా పత్రాన్ని బ్రాంచ్ సిబ్బందికి అందజేశారు. బ్రాంచ్ అభివృద్ధికి కృషిచేసిన మేనేజర్ జి.మొగులయ్య, ఆర్ఎం వెంకట గోపాల్, ఏఎంజి మహేందర్, క్యాషియర్ సి.రమ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రహ్లాద్ రెడ్డి, ఇతర డైరెక్టర్లు, ప్రముఖ సీనియర్ న్యాయవాది వీరారెడ్డి, నర్సింగ్ రావు, మధుసూదన్ రెడ్డి, డాక్టర్ కృష్ణ కుమార్ కుల్కర్ణి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

చిట్టిబాబు దంపతులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి

నవతెలంగాణ-జోగిపేట



జోగిపేటలో ఓ ప్రయివేటు కార్యక్రమానికి హాజరైన మంత్రి దామోదర్ రాజనర్సింహ.. అందోల్-జోగిపేట మున్సిపల్ 17వ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు సతీమణి రాధిక జన్మదినం సందర్భంగా వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరింత ఎత్తుకు ఎదగాలని వారిని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా మంత్రికి వారు స్వీట్ తినిపించారు. పలువురు నాయకులు, అధికారులు ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

విష జ్వరాలు విస్తరించకుండా పారిశుధ్య చేపట్టండి



నవతెలంగాణ-జహీరాబాద్

వాతావరణంలో మార్పుల కారణంగా విష జ్వరాలు ప్రబలే ఆస్కారం ఉన్నదని.. కాబట్టి 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యమ్రకంలో భాగంగా ప్రతీ గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టాలని జెడ్పీ సీఈఓ జానకి రెడ్డి అన్నారు. జహీరాబాద్ మండలంలోని కొత్తూరు(బి) గ్రామాన్ని మంగళవారం సందర్శించి పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించి చెట్లను నాటారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమానికి కావాల్సిననిధులను కూడా ముందస్తుగానే సమకూర్చడం జరిగిందనిన్నారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్ర మాలతో ఎన్నో రోగాలను నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహేందర్ రెడ్డి, ఎంపీఓ, కార్యదర్శి సంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ కోటాలో గంగారం విద్యార్థికి త్రిబుల్ ఐటీ..

నవతెలంగాణ-కొండాపూర్



మండలంలోని గంగారం ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివిన వడ్ల షణ్ముఖ ప్రియ స్పోర్ట్స్ కోటాలో బాసర త్రిబుల్ ఐటీకి ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పండరి నాయక్ తెలిపాడు. జాతీయస్థాయి యోగాలో స్పోర్ట్స్ కోటాలో సీటు లభించిందని పండరి నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు నరసింహారెడ్డి, సర్పంచ్ నర్సింలు, ఎంపీటీసీ కాంతయ్య, అంజిరెడ్డి, నర్సింలు, భాస్కర్, శేఖర్, ఉపాధ్యాయులు ఆ విద్యార్థికి అభినందనలు తెలిపారు.

విద్యార్థులు భోజనం చేయడానికి ప్లేట్లు పంపిణీ



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1054 మంది విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం చేయడం కోసం పూర్ణసాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో మంగళవారం ప్లేట్లు పంపిణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మంగీలాల్ మాట్లాడుతూ.. పేద పిల్లలకు చేయూత నిచ్చి సాయం చేసినందుకు సంస్థ చైర్మెన్ ప్రవీణ్‌కు అభినందనలు తెలిపారు. విద్యార్థులు కూడా జీవితంలో స్థిర పడి, సమాజానికి తమవంతు సాయం చేసి ఆదర్శంగా నిలవాలని సూచించారు. అంతకుముందు ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రమాదాల నివారణకే వాహనాల తనిఖీ

నవతెలంగాణ-జహీరాబాద్



ప్రమాదాల నివారణతో పాటు అసాంఘిక కార్యక్రమాలను ఎక్కడికక్కడ కట్టడి చేసేందుకు వాహనాల తనిఖీ చేపడుతున్నట్టు ఎస్ఐ కాశీనాథ్ అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని భవాని మందిర్‌తో పాటు వివిధ రోడ్లపై మంగళవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ ఆదేశాలతో జహీరాబాద్‌లోని భవాని మందిర్ ఎక్స్ రోడ్ నందు సర్కిల్ సిబ్బంది అందరితో కలిసి మెగా వెహికల్ చెకింగ్ నిర్వహించినట్టు చెప్పారు. ఈ వాహనాల తనిఖీలో షాడో(స్నిఫర్ డాగ్)యొక్క సహకారం తీసుకున్నట్టు చెప్పారు. ఈ తనిఖీల్లో ఆరు డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్టు చెప్పారు. అదేవిధంగా 8 వితౌట్ నెంబర్ ప్లేట్, అనగా రిజిస్ట్రేషన్ కాకుండా లేదా నంబర్ ప్లేట్లు రెండు లేకుండా తిరిగే వాహనాలను సీజ్ చేసినట్టు చెప్పారు. నెంబర్ ప్లేట్లు లేకుండా రోడ్లపైన తిరిగితే వాహనాలనును సీజ్ చేసి ఆర్టీవో అధికారికి అప్పజెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై ప్రసాద్‌రావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అందరూ 'స్వచ్ఛదనం-పచ్చదనం'లో భాగస్వాములవ్వాలి



నవతెలంగాణ-జహీరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ జెడి నారాయణరావు పిలుపునిచ్చారు. పట్టణంలోని ఐదవ వార్డులో రెండో రోజైన మంగళవారం చేపట్టిన పరిశుభ్రత కార్యక్రమాలను పరిశీలించి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డికి పలు సూచనలు చేశారు. వర్షాలు కురుస్తున్నందున మున్సిపల్ తాగునీటి సరఫరా చేస్తున్న ట్యాపులన్నింటీ లీకేజీలను నివారించాలన్నారు. ట్యాంకుల పరిశుభ్రతను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో శాంత ఇన్‌స్పెక్టర్ సంధ్యారాణి, రవీందర్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతాలేమితో చేపడుతున్న పనులు నిలిపి వేయించిన కౌన్సిలర్

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



నాణ్యతా లోపంతో నిర్మాణం చేపట్టిన అండర్ డ్రయినేజీ పనులను 6వ వార్డ్ కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి నిలిపి వేయించారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని బాలాజీనగర్ కాలనీలో రెండ్రోజుల క్రితం అండర్ డ్రయినేజీ పనులు నిర్మాణం చేపట్టారు. అయితే నిర్మాణ దశలో ఉన్న డ్రైనేజి పనుల్లో నాణ్యత లోపించడంతో.. నిర్మాణ పనులను కౌన్సిలర్ నిలిపివేయించారు. పనులలో నాణ్యత లేదని మున్సిపల్ అధికారులు మీద మండిపడ్డారు. దాంతో మేనేజర్ నిర్మల, ఏఈ శ్రీకాంత్ పనులను పర్యవేక్షించి మళ్ళీ తప్పు జరగకుండా చూస్తామని కౌన్సిలర్‌కు తెలిపారు. అధికారుల పర్యవేక్షణతో తిరుగి పనులు మొదలయ్యాయి. నాణ్యతా లోపంతో నాసిరకం పనులు చేపడితే ఉపేక్షించేది లేదని ఆమె అధికారులను హెచ్చరించారు.

గద్దర్ చిత్రపటానికి ఘన నివాళ్లు..



నవతెలంగాణ-వట్‌పల్లి

మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్డు పక్కన అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలరాజ్, ప్రధాన కార్యదర్శి దాసయ్య అధ్యక్షతన ప్రజా యుద్ధనౌక, గాయకుడు గద్దర్ తొలి వర్థంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆయన తొలి వర్థంతిని పురస్కరించుకొని వచ్చే ఏడాది జనవరి 31న గద్దర్ జన్మదినం సందర్భంగా విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు మంగళవారం రోజున విగ్రహాన్ని నిలబెట్టేందుకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన దళిత నాయకులు, మాజీ సర్పంచ్ సంగారెడ్డితో పాటు పలువురు రాజకీయ నాయకులు, కుల సంఘాల నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రొ. జయశంకర్

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఉద్యమ స్ఫూర్తి ప్రదాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచారని పలువురు ప్రజాప్రతినిధులు కొనియాడారు. జయశంకర్ సార్ జయంతి సందర్భంగా మంగళవారం రోజున జిల్లా వ్యాప్తంగా ఆయన చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఆయన ఆశయ సాధనకు ప్రతీఒక్కరూ కృషి చేయాలన్నారు.

ఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరూ ఆయన సాధనకు కృషి చేయాలని భూపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు రాకేష్ షెట్కార్, సాగర్ సెట్కర్‌లు జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని అనంతసాగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జయశంకర్ సార్ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ పాండు రంగారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ వాదాన్ని ఐదు దశాబ్దాల పాటు ప్రజల్లో నిలబెట్టిన గొప్ప మహనీయుడు, తెలంగాణ సమాజానికి జరిగే అన్యాయాలని, దోపిడిని, అనచివేతను నిరంతరం వ్యతిరేకించి, ఉద్యమంగా మలిచిన మనిషి, గొప్ప ఉపాధ్యాయుడు జయశంకర్ సార్ అని కొనియాడారు. స్వరాష్ట్రాన్ని చూడకుండానే వెళ్లిపోవడం బాధాకరమన్నారు. ఆయన ఆశయాలని, ఆశలని నిరంతరం సమాజంలో ఉండడానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంగు భాయి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభా రాణి, ఉపాధ్యాయులు దుర్గం పండరి, గంగా మోహన్, బం ద్రం పల్లి ప్రధానోపాధ్యాయులు దత్తు విద్యార్థులు పాల్గొన్నారు.

ఖేడ్ పట్టణంలోని 4వ వార్డులో ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి గుర్రపు మచ్చేందర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమానికి జీవితాన్ని త్యాగం చేసిన ఘనత ప్రొఫెసర్ జయశంకర్ సార్‌ది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ బాషిత్, నారాయణఖేడ్ మండల తాజా మాజీ జడ్పీటీసీ లక్ష్మీ బాయి రవీందర్ నాయక్, నాగల్గిద్ద మండల తాజా మాజీ వైస్ ఎంపీపీ పండరి యాదవ్ తదితరులు ఉన్నారు.

ఐడీఏబొల్లారం : సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా మంగళవారం బొల్లారం తాత్కాలిక మున్సిపాల్టీ భవనంలో జయశంకర్ సార్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను రోజా బాల్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రొఫెసర్ జయశంకర్ సార్ తన చివరి శ్వాస వరకు తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ మంగతయారు, ఆర్వో నరసింహులు, మేనేజర్ నిర్మలా రెడ్డి,వార్డు ఆఫీసర్లు, మున్సిపాల్టీ సిబ్బంది పాల్గొన్నారు.

సంగారెడ్డి : స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆదేశాలతో సంగారెడ్డి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి బీఆర్ఎస్ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. తెలంగాణ కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన త్యాగాన్ని, కృషిని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మెన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ కొండల్ రెడ్డి, పట్టణాధ్యక్షులు ఆర్.వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, పాండురంగం, ఎర్రోళ్ల చిన్న, రుక్ముద్దీన్, అజీమ్, గోవర్ధన్‌రెడ్డి , మోహన్ సింగ్ నాయక్, జలంధర్, పరశురాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ : స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, మున్సిపల్ కార్యాలయంలో, తహసీల్దార్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి సంబంధిత అధికారులు నివాళ్లర్పించారు. అలాగే హుగ్గేల్లి రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. వ్యవసాయ సంచాలకులు భిక్షపతి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళ్లర్పించారు.కార్యక్రమంలో వ్యవ సాయ

ఘనంగా జయశంకర్ సార్‌కు నివాళ్లు..

శాఖ సిబ్బంది ప్రదీప్‌కుమార్, వీరేందర్, ప్రవీణ్, స్వర్ణ భాయి, నాగరాణి, ఆయేషా, కనిజ్, చరణ్, అజ్మత్, రైతులు కిషన్ రావు, నరసింహారెడ్డి, తుక్కరెడ్డి, కిషన్ రాథోడ్ పాల్గొన్నారు.

జిన్నారం : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బిక్షపతి ఆధ్వర్యంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి.. ఆయన సేవలను కొనియాడారు. భారతీయ విద్యావేత్తగా కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా ఆయన సేవలు మరువలేనిన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ స్వామి, ఆర్ఐ జయప్రకాశ్ నారాయణ పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : రేజింతల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం సఫియా సుల్తానా ఆధ్వర్యంలో విద్యార్థులు జయ శంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అలాగే మండల పరిధిలో ఆయా కార్యాలయాల్లో ఎంపీడీవో సురేష్, మల్గిలో మాజీ సర్పంచ్ మారుతి యాదవ్ జయ శంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు.



















వివేచనతో నిర్ణయం తీసుకోవాలి

- హైదరాబాద్ ట్రిబుల్ ఐటీ అధ్యాపకురాలు డాక్టర్ కవిత వేమూరి

నవతెలంగాణ-పటాన్‌చెరు



'మన అవగాహనలను గుడ్డిగా అంగీకరించడం కంటే విమర్శనాత్మకంగా అంచనా వేయాలని, దానిని పునర్నిర్మించి వివేచనతో ఓ నిర్ణయానికి రావాలి'అని హైదరాబాద్ ట్రిబుల్ ఐటీ అధ్యాపకురాలు డాక్టర్ కవిత వేమూరి సూచించారు, గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్స్‌లోని మనస్తత్వశాస్త్ర (సైక లజీ) విభాగం అధ్వర్యంలో 'మెదడును అర్థం చేసుకోవడం నిర్ణయం తీసుకోవడంలో దాని పాత్ర, ప్రభావాలు' అనే అంశంపై మంగళవారం ఆమె అతిథ్య ఉపన్యాసం చేశారు. మానవ ప్రవర్తన సంక్లిష్టతలు, వివిధ రంగాలలో దాని చిక్కులను ఆమె వివరించారు. నిర్ణయాధికారంలోని సంక్లిష్టతను డాక్టర్ కవిత నొక్కి చెబుతూ, మన నిర్ణయాలు అంతిమంగా అనిపించినప్పటికీ, అని అనేక అంశాలచే ప్రభావితమవుతాయని చెప్పారు. ఎంపికలపై సాధారణంగా అవగాహనలు,పక్షపాతాలు, సామాజిక ప్రభావాలు ఉంటాయన్నారు. వ్యక్తిగత, ఆర్థిక సందర్భాలలో ఈ ప్రభావాల గురించి తెలుసుకోవాల్సిన ప్రాముఖ్యతను వివరిస్తూ, నిర్ణయం తీసుకోవడంపై అభిజ్ఞా పక్షపాతాల ప్రభావం, ముఖ్యంగా నిర్ధారణ పక్షపాతం గురించి చెప్పారు. నిర్ణయం తీసుకోవడంలో ముఖ్యంగా సూక్ష్మ స్థాయిలో భావోద్వేగాల ఔచిత్యాన్ని ఎత్తిచూపారు. స్థూల విశ్లేషణలు భావోద్వేగాలను విస్మరించినప్పటికీ, నిర్ణయాలు తీసుకోవడంలో అవి కీలకపాత్ర పోషిస్తాయన్నారు. నిర్ణయం తీసుకోవడంలో, మెదడు పనితీరును అర్థం చేసుకోవడంలో న్యూరో సైన్స్ ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు. ఈ రంగంలో వెలువడుతున్న పలు పరిశోధనా వ్యాసాలు, పత్రాలను అధ్యయనం చేయాలని విద్యార్థులకు సూచించారు. సైకాలజీవిభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ దుర్గేష్ నందిని, అతిథిని స్వా గతించి, విద్యార్థులకు పరిచయంచేసి,చర్చను ప్రారంభించారు.

మహనీయులకు ఘన నివాళ్లు..





నవతెలంగాణ-గుమ్మడిదల

ప్రొఫెసర్ డాక్టర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం రోజున గుమ్మడిదల, అన్ని గ్రామాల పంచాయతీ కార్యాలయాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, విద్యావేత్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

గద్దర్‌కు నివాళి..

మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా యుద్ధనౌక విఠల్ రావు అలియాస్ గద్దర్ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని మాజీ జెడ్పీటీసీ కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ మండలి తులసీదాస్, తుడుం శ్రీనివాస్‌తో పాటు వివిధ ఎమ్మార్పీఎస్ సంఘాల నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కళాకారులు ప్రజా గాయకుడు గద్దర్ లేని లోటు తీరనిదని స్మరించుకున్నారు. పాటలతో ఆయనకు నివాళులర్పించారు. జన చైతన్య కళా సంస్థ అధ్యక్షుడు ముద్దల ఎల్లయ్య మాట్లాడుతూ.. ప్రజా యుద్ధనౌక గద్దర్ లేకపోవడంతో.. కళాకారుల గొంతులు మూగబోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మరిగాని యాదగిరి, రవి, కిష్టయ్య, పలువురు కళాకారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికుల కోసం రూ.5000 కోట్లు కేటాయించాలి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



కలుగీత కార్మికుల ఉపాధి, గౌడ కులస్తుల సంక్షేమం కోసం బడ్జెట్‌లో రూ.5000 కోట్లు కేటాయించాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆశన్న గౌడ్, రమేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆగస్టు 2 నుంచి 18 వరకు 'అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్రను కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం నారాయణఖేడ్‌లో అమరవీరుల యాది సభను నిర్వహించి మాట్లాడారు. కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడి అమరులైన సంఘం నాయకులను యాది చేసుకుంటూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆగస్టు 2న బొలగాని పుల్లయ్య 36వ వర్ధంతి నుంచి 18న సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి వరకు అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్రను జిల్లాలో అన్ని మండలాల్లో నిర్వహించి.. 18న సంగారెడ్డిలో ముగింపు కార్యక్రమం నిర్వహించనున్నట్టు చెప్పారు. ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో కల్లుగీత కార్మికుల ఉపాధి కోసం గౌడ కులస్తుల సంక్షేమం కోసం కేవలం రూ.68 కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. ఇది ఏ మూలకు సరిపోదని.. వెంటనే రూ.5000 కోట్లు కేటాయించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రజా ప్రతినిధులకు, సంబంధిత అధికారులకు ఈ సందర్భంగా విన్నవిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నరసింహ గౌడ్ , రాజు గౌడ్ లక్ష్మణ్ గౌడ్ డాక్టర్ బాల గౌడ్, నాయకులు సుభాష్‌గౌడ్, శ్రవణ్ కుమార్ గౌడ్, మహేష్‌గౌడ్, దత్తు గౌడ్, కిషన్ గౌడ్, వెంకగౌడ్, దస్తా గౌడ్ , నరేష్ గౌడ్,అజయ్ గౌడ్, దస్తా గౌడ్ , చంద్రకాంత్ గౌడ్, దత్తగౌడ్,నర్సాగౌడ్,మోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జీఎంఆర్ తీరుపై భగ్గుమన్న కాంగ్రెస్ శ్రేణులు

- ప్రోటోకాల్ పాటించాలని విజ్ఞప్తి
- బొల్లారంలో కాంగ్రెస్ మీడియా సమావేశం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



రెండ్రోజుల క్రితం పటాన్చెరువు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో జరిగిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అనుస రించిన తీరుపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భగ్గుమన్నాయి. బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి చెక్కులను పంపిణీ చేయడం పట్ల కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ మేరకు మంగళవారం బొల్లారంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, రాష్ట్రకార్మిక నాయకులు వరప్రసాద్ రెడ్డిలు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే జిఎంఆర్ వ్యవహార శైలి సరికాదన్నారు. అధికారంలో లేని బీఆర్ఎస్‌కు చెందిన నాయకుడిని పక్కన పెట్టుకోవడం ఏంటని ప్రశ్నించారు. దానివల్ల ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్తాయన్నారు. కనీసం ప్రోటోకాల్ పాటించి కార్యక్రమాన్ని జరపాల్సి ఉందన్నారు. ప్రోటోకాల్ పాటించి కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్స్ గానీ పార్టీ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు, ఇతర నాయకులు ఉండగా వేరే పార్టీకి చెందిన వ్యక్తులతో చెక్కులు పంపిణీ చేయించడం సరికాదన్నారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలన్నారు.

బీసీలకు అన్యాయం చేసిన బాల్‌రెడ్డి..

మాజీ జెడ్పీటీసీ బాల్‌రెడ్డి బీసీలకు అన్యాయం చేస్తున్నారని మాజీ ఎంపీటీసీ కృష్ణంరాజు, నర్సింహారాజు తీవ్రంగా మండిపడ్డారు.గతంలో ఆయన చేసిన చర్యలకు పదో వార్డులో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. చౌదరి కమ్యూనిటీకి చెందిన శైలజను బీసీ కోటాలో నిలబెట్టి కౌన్సిలర్‌గా గెలిపించారన్నారు. బాల్‌రెడ్డి అన్యాయాలను ఎదురించాల్సిన సమయం ఆసన్న మైందన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా వారి పెత్తనమే సాగాలనే రోజులు పోయాయని హెచ్చరించారు. బాల్‌రెడ్డి రాజకీయాలకు ప్రజలే సరైన సమయంలో బుద్ధి చెప్తారని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులకు, కార్యకర్తలకు సముచిత ప్రాధాన్యం కల్పించి నాయకులు ముందుకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రాధా, చంద్రయ్య, కోఆప్షన్ సభ్యులు మునీర్, స్థానిక నాయకులు రమణయ్య, రాజ్ గోపాల్, చంద్రారెడ్డి, చక్రపాణి, వెంకటయ్య, అబ్దుల్ బషీర్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన



నవతెలంగాణ-జోగిపేట

ఎస్సీ మాదిగ రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా ఆందోల్ మాల పోరాట సమితి నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యకమం నిర్వహించారు. ముందుగా జోగిపేట అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో ఎస్సీ వర్గకరణను సుప్రీంకోర్టు వెనక్కి తీసుకోవాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాల పోరాట సమితి సంఘం నేతలు మాట్లాడుతూ.. సుప్రింకోర్టు ఎస్సీలకు వర్గీకరణ పేరుతో విడదీయడం హేయమైన చర్య అని, సుప్రీం తీర్పును ఖండిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో అందోల్ నియోజకవర్గ మాల నేతలు లక్ష్మణ్, మన్నే పోచయ్య, పాండు, అనీల్ కుమార్, ,ఆందోల్ మల్లేశం, పొట్టిపల్లి మొగులయ్య, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు భిక్షపతి, వేణుగోపాల్, దీనాబాందవ్, మహేష్, కరుణాకర్, సటికె రాజు ,దాసరి దుర్గయ్య , మన్నె పరిపూర్ణ పెండ గోపాల్, బాల్ చెందర్, హన్మంత్, కిషన్ బహుజన ప్రసాద్, బానుతేజ తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛదనంపై ర్యాలీ

నవతెలంగాణ-న్యాల్‌కల్

'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమంలో భాగంగా మంగళవారం రేజింతల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ నాయకులు, అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠాల హెచ్ఎం గురునాథ్, ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి,కార్యదర్శి అరుణ జ్యోతి, గ్రామ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సిరాజుద్దీన్, ఏఎస్ఎం పుణ్యవతి తదితరులున్నారు.

8న సఫాయి బంద్‌ను జయప్రదం చేయాలి

- జిల్లా గ్రామపంచాయతీ కార్మిక సంఘం కార్యదర్శి ఆసిఫ్



నవతెలంగాణ-మనోహరాబాద్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఒక్క రోజు సమ్మెను జిల్లాలోని గ్రామపంచాయతీ కార్మికులు జయప్రదం చేయాలని గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్ పేర్కొన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్‌తో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంద సంఘం ఇచ్చిన పిలుపులో భాగంగా ఒక్క రోజు సమ్మె నోటీసులు మంగళవారం మనోహరాబాద్ ఎంపీడీవో వెంకటేశ్వర్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆసిఫ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలనే డిమాండ్‌తో ఈ నెల 8న ఎంపీడీవో కార్యాలయాల ముందు చేపట్టే ఒక్క రోజు ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు స్వామి తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీని సందర్శించిన డిప్యూటీ డీఎంహెచ్‌ఓ



నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను మంగళవారం మెదక్ జిల్లా డిప్యూటీ వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ జ్ఞానేశ్వర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్ర పరిసరాల పరిశుభ్రతను ప్రత్యేకంగా పరిశీలించారు. ఔట్ పేషెంట్ విభాగం, మందుల గది నిర్వహణ, ఇన్ పేషెంట్ విభాగం, ఐఎల్ఆర్ లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ ఆసుపత్రి పరిసర ప్రాంతాలలో పరిశుభ్రత, ఆసుపత్రిలో వివిధ విభాగాల నిర్వహణ, సిబ్బంది పనితీరుపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రజలలో ప్రభుత్వ ఆసుపత్రిలో లభించే వైద్యం పట్ల నమ్మకం కలిగేలా చూడాలన్నారు. ఆసుపత్రి నిర్వహణ సంతృప్తిని ఇచ్చిందని, ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలన్నారు.

ముమ్మరంగా స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాలు





నవతెలంగాణ-మనోహరాబాద్

గ్రామాలలో చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాలు మండలంలోని పంచాయతీలలో ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మండలంలోని కాళ్ళకల్‌లో కార్యదర్శి రాజు ఆధ్వర్యంలో గ్రామంలో వీధులలో తిరుగుతూ ప్రతి ఒక్కరికి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అలాగే గ్రామంలోని వాటర్ ట్యాంకులను శుభ్రంచేయడంతో పాటు వాటి వద్ద ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి అక్కడక్కడ పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించేందుకు గడ్డి మందును పిచికారి చేశారు. అలాగే వాటర్ క్లోరినేషన్ కార్యక్రమాలను చేపట్టారు. అలాగే మండలంలోని మనోహరాబాద్ గ్రామపంచాయతీలో మొదటి రోజు కార్యదర్శి రూపాగౌడ్ ఆధ్వర్యంలో గ్రామంలోని వీధులను శుభ్రంగా ఊడ్చారు. అనంతరం ఐటీసి మిషన్ సంస్థ ఆధ్వర్యంలో గ్రామంలో తడిపొడి చెత్తపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించారు. అలాగే గ్రామంలో ఎవరైనా ప్లాస్టిక్ కవర్లు గాని ప్లాస్టిక్ సంచులను కానీ ఉపయోగించకూడదని దాంతో పర్యావరణానికి కలిగే హాని గురించి ప్రజలకు వివరిస్తూ గ్రామంలో ప్లాస్టిక్‌ను వాడకుండా నిషేదాన్ని పాటించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడి, గ్రామపంచాయతీ సిబ్బంది ఆసిఫ్, బాలక్రిష్టారెడ్డిలతో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కరాటే మాస్టర్‌ను సన్మానించిన ఎస్సై, గ్రామస్తులు



నవతెలంగాణ-నిజాంపేట

ఆరోగ్యమే మహాభాగ్యం టీం ఆధ్వర్యంలో కరాటే క్లాసులు నిర్వహించి వారిని, హైదారాబాద్‌లో మొదటి జాతీయస్థాయి సుబ్బు షోటోకాన్ కరాటే అకాడమి నిర్వహించిన పోటీల్లో నిజాంపేట్ నుంచి 24 మంది విద్యార్థులు పాల్గొని బంగారు పతకాలను సాధించారని ఎస్సై శ్రీనివాసరెడ్డి తెలిపారు. కరాటే వల్ల పిల్లలకు ఆత్మరక్షణ, ఏకాగ్రత, క్రమశిక్షణ, విశ్వాసం, ఒత్తిడి ఆందోళనలను అధిగమించడానికి ఒక గొప్ప మార్గమని, శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఇది ఒక మంచి ఆహ్లాదకరమైన వాతావరణమన్నారు. కరాటే మాస్టర్ బ్లాక్ బెల్టు సంపత్ కుమార్‌ను ఆరోగ్యమే మహాభాగ్యం టీం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చల్మెటి నరేందర్, జీడి తిరుపతి,పప్పుల సిద్ధరాం రెడ్డి, చికోటి వెంకటేశం, నాయిని వెంకటేశం, కిషోర్, శ్రీకాంత్ గౌడ్, శివలింగం, పిల్లల తల్లిదండ్రులు ప్రశంసించి సత్కరించారు.

తపస్సు ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు

- పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికుల నియామకం



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలంలోని రెడ్డిపల్లి, చేగుంట,మక్కరాజ్ పేట్, అనంతసాగర్, రుక్మ పూర్, పులి మామిడి, కిస్టాపూర్, చందాయ్ పేట్, బోనాల్, ఇబ్రహీంపూర్, కరీంనగర్, గొల్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం తపస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తపస్ జిల్లా అధక్షులు, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్‌లు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి అన్ని ప్రభుత్వ పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికులను నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న డీఎలను వెంటనే ప్రకటించాలని, డీఎస్సీ ఫలితాలను ప్రకటించి, నూతన ఉపాధ్యాయులను నియమించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ఉపాధ్యక్షులు దేశపతి కృష్ణమూర్తి, తూప్రాన్ డివిజన్ తపస్ కార్యదర్శి ప్రభాకర్, తపస్ మండల అధ్యక్షుడు రావుల వెంకటేష్, తిరుపతి, మల్లారెడ్డి, సిద్ధిరాములు, కృష్ణమూర్తి, పరశురాం, తదితరులు పాల్గొన్నారు.

పాతలింగాయి పలిలో తల్లిపాల దినోత్సవం



నవతెలంగాణ-పాపన్నపేట

పాపన్నపేట మండల పరిధిలోని పాత లింగాయి పల్లి గ్రామంలో మంగళవారం అంగన్ వాడి కేంద్రం 1,2,కేంద్రంలో "తల్లిపాల దినోత్సవ వారోత్సవాలు" ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్ వైజర్ మంజుల,అంగన్ వాడి టీచర్లు నిమ్మలగారి సౌమ్య,దాడం స్వరూప, ఆయా సున్నం సుజాత,తదితర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

మండలంలో తల్లిపాల వారోత్సవాలు

- పాల్గొన్న జిల్లా డిప్యూటి వైద్య ఆరోగ్య అధికారి జ్ఞానేశ్వర్




నవతెలంగాణ - నార్సింగి

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాలు మండల కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ సుజాత ఆధ్వర్యంలో రెడ్డి సంఘంలో భారీగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు శ్రీమంతం, బిడ్డలకు అన్న ప్రాసాన, పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి జ్ఞానేశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొనగా మండల వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవికుమార్, ఆరోగ్య నిపుణురాలు శోభలు పాల్గొని తల్లిపాల విశిష్టతను వివరించారు. చాలా మంది అపోహల వల్ల బిడ్డ కు ముర్రు పాలు పట్టరని, ముర్రు పాలకు మించిన టీకా లేదన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. బిడ్డకు పాలు పట్టేటప్పుడు ఎక్కువ శాతం తల్లులు ఒకవైపు నుంచి పూర్తిగా తాగించక వేరే పక్క పాలు పట్టిస్తారని, అలా కాకుండా ఒక వైపు వచ్చే పాలు పూర్తిగా తాగించిన తర్వాతనే ఇతర వైపు పాలు పట్టాలని, అలా చేస్తేనే బిడ్డ సంపూర్ణ పోషకాలు లభిస్తాయని వివరించారు. నార్సింగి అంగన్వాడీ ఒకటవ సెంటర్, భీమ్రావు పల్లి సెంటర్ ఆయాలు పదవి విరమణ పొందుతున్న సందర్భంగా వారికి శాలువాలతో సన్మానించి, చీర సారేలు పెట్టి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ విద్యార్థులతో వేయించిన డాక్టర్, ఏఎన్ఎం, ఆశా వర్కర్, అంగన్వాడీ టీచర్, సూపర్వైజర్ ల వేషధారణ విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో నిర్వాహకురాలు, అతిథులతో పాటు ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

పెండింగ్ డీ.ఏలు వెంటనే విడుదల చేయాలి

- జిల్లా అధ్యక్షుడు రాజగోపాల్



నవతెలంగాణ-నార్సింగి

ఎస్టీయూటీఎస్ సభ్యత్వ నమోదులో బాగంగా జిల్లా అధ్యక్షుడు రాజగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు చేయించారు. ఈ సందర్భంగా రాజగోపాల్ నార్సింగి ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలని, పీఆర్సీ నివేదిక తెప్పించుకొని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూటీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోచయ్య, రాష్ట్ర కార్యదర్శి రాజు, జిల్లా నాయకులు దుర్గా రాములు, గోపాల్, వెంకటేశం, ప్రసాద్ పాల్గొన్నారు.

స్వచ్ఛదనం-పచ్చదనం పక్కా కార్యాచరణతో నిర్వహించాలి

- జిల్లా ప్రత్యేక అధికారి భారతి హెూలికేరి , జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- స్వచ్ఛతనం -పచ్చదనం కార్యక్రమంపై విద్యార్థులతో ర్యాలీ



నవతెలంగాణ-నర్సాపూర్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పచ్చదనం.. స్వచ్ఛదనం కార్యక్రమాన్ని పక్కా కార్యాచరణతో చేపట్టాలని జిల్లా ప్రత్యేక అధికారి భారతి హెూలి కేరి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌లు తెలిపారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు నర్సాపూర్ పట్టణంతోపాటు నియోజకవర్గంలోని శివంపేట మండలంలోని చిన్నగొట్టిముక్ల గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టరు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రత్యేక అధికారి భారతి హలికేరి, కలెక్టర్ రాహుల్ రాజ్‌లు పాల్గొన్నారు. అనంతరం నర్సాపూర్ పట్టణంలో ర్యాలీ లో పాల్గొన్న జిల్లా ప్రత్యేక అధికారి , జిల్లా కలెక్టర్, మహిళా సంఘాల బాధ్యులు, విద్యార్థులు ర్యాలీలో పాల్గొని, నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి భారతి హెూలికేరి మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణ పచ్చదనం పెంపు లక్ష్యాలతో ప్రభుత్వం ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు వారంలో రెండు రోజులు డ్రై డేగా పాటించాలని, ఇంట్లోని పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ వస్తువుల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించాలని, ఇల్లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం ద్వారా మన ఇంటిని ఎలా శుభ్రంగా ఉంచుతామో అదే విధంగా మన గ్రామాన్ని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలాన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాలను ప్రతి రోజు పక్కాగా నిర్వహించి రాష్ట్రంలోనే మన జిల్లా ప్రథమ స్థానంలో ఉండే విధంగా కృషి చేయాలని , ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తి స్థాయిలో తగ్గించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, చిన్నతనం నుంచే పారిశుద్ధ్య నిర్వహణ పట్ల పిల్లలకు అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, సంబంధిత మున్సిపల్ కమిషనర్ జైత్రం నాయక్, మున్సిపల్ చైర్మన్ దుర్గప్ప గారి అశోక్ గౌడ్, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి















నవతెలంగాణ-మనోహరాబాద్

తెలంగాణ రాష్ట్ర సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని మండల కేంద్రంలోని జిల్లా ఉన్న పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన చేసిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కృపాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మెదక్ టౌన్

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ సార్ తన జీవితాన్ని ధారబోసారని మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి లుఅన్నారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జయశంకర్ సేవలను కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జయశంకర్ తన జీవితాంతం కష్టపడ్డారని పేర్కొన్నారు. తెలంగాణ భావజాల వ్యాప్తికి నిరంతరం కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డమీద కృష్ణ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్‌లు కృష్ణారెడ్డి, కిషోర్ కుమార్, జయరాజు, ఆర్ కె శ్రీనివాస్, నాయకులు లింగ రెడ్డి, ప్రభు రెడ్డి, చింతల నర్సింలు, గౌస్, మధు, నగేష్, శ్రీనివాస్, మహమ్మద్, ఇస్మాయిల్, కిరణ్, చందపాషా తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కౌడిపల్లి

మండల కేంద్రమైన కౌడిపల్లిలో గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల పాఠశాలలో ప్రిన్సిపల్ సిహెచ్ ఫణి కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ జాతిపిత ఆచార్య జయశంకర్ సార్ 90వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల పాఠశాల సిబ్బంది ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 1952 తొలి దశ ఉద్యమం మొదలు 2011 ఆయన మరణం దాకా తెలంగాణ అభివృద్ధి కోసం పనిచేశారన్నారు. ప్రత్యేక తెలంగాణ ఆవశ్యకత ఏంటి అనేది తన రచనల ద్వారా అనేక పుస్తకాలు రచించి తెలంగాణ ప్రజానీకాన్ని మేల్కొల్పారన్నారు. ఇతర ఉపాధ్యాయులు తమ తమ అభిప్రాయాలను సందేశాలను పిల్లలకు వినిపించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథి కళాశాల పాఠశాల పూర్వ ప్రిన్సిపల్ శాలిని, వైస్ ప్రిన్సిపల్ నరసింహ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

తెలంగాణ స్వరాష్ట్ర స్వాప్నికుడు, సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని, తెలంగాణ కోసం చేసిన కృషిని, త్యాగాన్ని మెదక్ కార్యాలయ సిబ్బంది స్మరించుకున్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఏ.వో యునస్ మాట్లాడుతూ తొలిదశనుంచి మలి దశ ఉద్యమం దాకా తెలంగాణ సాధన దిశగా వారు చేసిన భావజాల వ్యాప్తి, దశాబ్దాలపాటు సాగిన ఉద్యమంలో వారు అందించిన అచంచల పోరాట స్ఫూర్తి అజరామరమైనదని కొనియాడారు. ప్రొఫెసర్ జయశంకర్ అడుగుజాడల్లో తాను మలిదశ తెలంగాణ ఉద్యమానికి సారథ్యం వహించి, చివరి దాకా శాంతియుత పద్ధతిలో పార్లమెంటరీ పంథాలో ప్రజా ఉద్యమాన్ని కొనసాగించి, అరవై ఏండ్ల స్వయంపాలన ఆకాంక్షను నిజం చేసుకున్నామన్నారు. రాష్ట్రంలో ప్రొఫెసర్ జయశంకర్ స్ఫూర్తినే కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయం ఉద్యోగులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమకారుడు ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఉత్సవాలు పంచాయితీ కార్యదర్శి నాగభూషణం ఆధ్వర్యంలో నార్సింగి గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పంచాయితీ కార్యదర్శి నాగభూషణం, మండల వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవికుమార్‌లు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జయశంకర్ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో తొలి దశ లో చేసిన అలుపెరిగిన పోరాటాన్ని, మలి దశ పోరాటంలో ప్రత్యేక రాష్ట్ర సాధన అవసరాన్ని వివరించి ఉద్యమం లో యువత పాలుపంచు కునేలా చేయడంలో ఆయన కృషిని గుర్తు చేసుకున్నారు. ప్రొఫెసర్ జయశంకర్ రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి నాగభూషణం, మండల వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవికుమార్, సీహెచ్ఓ లక్ష్మి, మిషన్ భగీరథ ఏ.ఈ స్వప్న, ఆరోగ్య నిపుణురాలు శోభ, పీహెచ్ఎన్ రేణుక, ఆరోగ్య సహాయకుడు కృష్ణ, ఏఎన్ఎం రేణుక, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-మెదక్ టౌన్

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆచార్య జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణకు సిద్ధాంతకర్తగా వ్యవహరించి ఉద్యమాన్ని ముందుకు నడిపించి దిశా నిర్దేశం చేశారని, తెలంగాణ సాధనలో ఆయన కృషి మరువలేమని ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు గణపతి, తిరుమలరెడ్డి, డాక్టర్ మల్లేశం, డాక్టర్ రాజా గౌడ్, వెంకటేశ్వర్లు అరుంధతి, సురేందర్ రావు, నాగరాజు, అంజయ్య, వేణు విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త,ఉద్యమ నిర్మాత, ప్రొఫెసర్ జయశంకర్ కొత్తపల్లి జయశంకర్ 90వ జయంతి వేడుకలు మండల ప్రత్యేక అధికారి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ పునః నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన జయశంకర్ సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషాద్రి, సీనియర్ అసిస్టెంట్ సుభాషిణి, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి









నవ తెలంగాణ-పెద్ద శంకరంపేట్

వర్షాకాలంలో వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చుని ఎంపీడీవో రఫీకు ఉన్నిసా అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని బూరుపల్లి గ్రామంలో మురికి కాలువలు, అంగన్వాడి ప్రభుత్వ పాఠశాలలో పరిశుభ్రంగా ఉంచాలని గ్రామ కార్యదర్శి పాషాకు సూచించారు. గ్రామంలో దోమల వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ స్వరూప ఆశ వర్కర్ రేణుక తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో జయచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని చేపట్టారు. తూప్రాన్ ఆర్డీవో కార్యాలయంలో ఉదయం 9.00 గంటల నుంచి 10.30 వరకు శ్రమదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్డీవో కార్యాలయ పరిసరాల్లోని పిచ్చిమొక్కలు, చెత్తను తొలగించారు. ఆర్డీవో కార్యాలయంలోని గదులను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొల్చారం

స్వచ్ఛదనం.. పచ్చదనంలో కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రమైన కొల్చారం సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ఆవరణలో ప్రిన్సిపల్ సత్యకుమారి ఆధ్వర్యంలో విద్యార్థినీలు మొక్కలు నాటారు. అలాగే స్వచ్ఛదనం పచ్చదనం, వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సత్య కుమారి, పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ ధనలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ బేగం జెవిపి, స్వప్న, పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు ఉపాధ్యాయ సిబ్బంది, ఆశా వర్కర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేగుంట

ప్రతి ఒక్కరు మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ రవీందర్ అన్నారు. పచ్చదనం - స్వచ్ఛతనం కార్యక్రమంలో భాగంగా చెట్ల మంగళవారం తిమ్మాయిపల్లి గ్రామాన్ని ఎంపీడీవో చెన్నారెడ్డితో కలిసి ఆయన సందర్శించారు. అనంతరం గ్రామంలో ఉన్న మిషన్ భగీరథ ఓవర్ హెడ్ ట్యాంకు క్లీనింగ్, వాటర్ టెస్టింగ్‌లను పరిశీలించారు. అనంతరం గ్రామంలో పరిశుభ్రత, ప్రజల ఆరోగ్య పరిస్థితుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ పరిశుభ్రతను కూడా ఎప్పటికప్పుడు శుద్ధి చేసుకుంటూ ఉండాలని, ఈ సీజన్లో వ్యాధులు ఎక్కువగా ప్రబలుతున్నాయని, ఎక్కువగా డెంగ్యూ వ్యాధులు వస్తున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ వర్షాకాల సీజన్లో ప్రజలందరికీ అందుబాటులో ఉండి అధికారులు సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో ఎల్లయ్య, డి ఎల్‌పీఓ యాదయ్య, ఎంపిఓ ప్రశాంత్, గ్రామపంచాయతీ కార్యదర్శులు, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

చరిత్రపై విస్తృత పరిశోధనలు జరగాలి

- అడిషనల్ ఎస్పీ మహేందర్



నవతెలంగాణ-మెదక్ టౌన్

విద్యార్థులకు చరిత్ర పట్ల జిజ్ఞాస కలిగించడానికి విస్తృత పరిశోధనలు జరగాలని అడిషనల్ ఎస్పీ మహేందర్ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆర్ట్స్ క్యాంపస్‌లో చరిత్ర విభాగం, టార్చ్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఒకరోజు వర్క్ షాప్‌ను నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మెదక్ జిల్లా అడిషనల్ పోలీస్ సూపరింటెండెంట్ మహేందర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. మరుగునపడిన తెలంగాణ చరిత్రను వెలుగులోనికి తీసుకొని రావడానికి స్వచ్ఛంద సంస్థ టార్చ్ చేస్తున్న కృషిని అభినందించారు. చరిత్ర పట్ల తనకు ఉన్న ఆసక్తి వలన తాను పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో ఎం.ఏ. చరిత్రను అధ్యయనం చేసినట్లు తెలిపారు. ముఖ్య వక్తగా విచ్చేసిన చరిత్ర పరిశోధకులు సునీల్ సముద్రాల మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర పరిధి చాలా విస్తృతమైనదని, మన చరిత్ర పూర్తిస్థాయిలో అధ్యయనం చేయడానికి అందుబాటులో లేదని అన్నారు. ఈ దిశగా మరుగున పడిన చరిత్రను వెలుగులోనికి తీసుకొని వచ్చి రాబోయే తరాలకు అందించాల్సిన అవసరం తప్పనిసరి అని ఆ దిశగా తమ సంస్థ చేస్తున్న పరిశోధనల గురించి వివరించారు. ఆత్మీయ అతిథిగా విచ్చేసిన కాట్రగడ్డ హిమాన్సి ప్రసంగిస్తూ విద్యార్థులు తాము ఏది కావాలనుకున్న అది తమ చాయిస్ వల్ల కావాలని పరిస్థితుల వల్ల కావద్దని సందేశం ఇచ్చారు. ప్రముఖ పురాజీవ శాస్త్ర పరిశోధకులు అరవింద్ ఆర్య మాట్లాడుతూ మన చరిత్రను, సంస్కృతిని తెలుసుకోవడానికి శిలా శాసనాల ద్వారా, తామ్ర శాసనాల ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు. ఈ సెమినార్‌లో ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్, అరవింద్ ఆర్య, సునీల్ సముద్రాల, కాట్రగడ్డ హిమాన్సి, సమన్వయకర్త, చరిత్ర విభాగ అధిపతి గణపతి, అధ్యాపకులు డాక్టర్ తిరుమల్ రెడ్డి, సురేందర్ రావు, డాక్టర్ మల్లేశం, డాక్టర్ రాజా గౌడ్, వెంకటేశం, అరుంధతి,నాగరాజు, విజయ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

గద్దర్‌కు ఘన నివాళులు



నవతెలంగాణ-తూప్రాన్

గద్దర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా తూప్రాన్ పట్టణంలో బస్టాండ్ వద్ద ఉద్యమకారులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మన్నె శ్రీనివాస్ ఆధ్వర్యంలో గద్దర్ చిత్రపటానికి మంగళవారం నివాళులర్పించారు. ప్రజాయుద్ధనౌక, ప్రజాకవి, గాయకుడు, తూప్రాన్ ముద్దుబిడ్డ గద్దర్ (గుమ్మడి విట్టల్) చేసిన సేవలను, త్యాగాలను, ఉద్యమాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కౌన్సిలర్లు రామునిగారి శ్రీశైలం గౌడ్, రవీందర్ రెడ్డి, పల్లెల రవీందర్ గుప్తా, నర్సోజి, రఘుపతి, మత్స్యశాఖ డైరెక్టర్ గడప దేవేందర్, కాంగ్రెస్ పట్టణ యూత్ అధ్యక్షులు రామునిగారి నాగరాజుగౌడ్, నర్సింగ్, సత్యనారాయణ యాదవ్, బొల్లు నాగులు, చిన్నలింగ్ మల్లికార్జున్ గౌడ్, బాయికాడి ఆంజనేయులు, గౌటి బాలేష్, గడ్డం వెంకటేష్, ఎండి హుస్సేన్, ఓయూ విద్యార్థి సంఘం నాయకులు శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే రోహిత్ రావు



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. నిజాంపేట మండలంలోని నందిగామ గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పాల్గొని నందిగామ పాఠశాలల్లో, బాట పోచమ్మ ఆలయం వద్ద మొక్కలను నాటారు. అనంతరం మృతుల కుటుంబాలకు ఆర్థిక ఆర్థిక సాయం అందజేశారు. నందిగామ గ్రామానికి చెందిన పాపయ్యగారి బాబు ,నర్సింలు, బాలరాజ్ కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కల్వకుంట గ్రామానికి చెందిన కాకెల్లి పురుషోత్తం, ఊసన్న రాజుల కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తానన్నారు. బొజ్జ నరస గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్వకుంట నుంచి నార్లాపూర్ వరకు బస్సు నడిచే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ గోవిందు, ఎంపీడీవో రాజిరెడ్డి, మిషన్ భగీరథ ఏ ఈ బిక్షపతి , ఆర్ఐ గంగాధర్ గౌడ్ , కార్యదర్శిలు హరీఫ్ హుస్సేన్ , యాదవ లక్ష్మి , ప్రశాంత్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశెట్టి సిద్ధ రాములు ,మారుతి మహేందర్ వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ , నసిరుద్దీన్, పాపయ్య గారి లింగస్వామి, ఆకుల బాలయ్య ,అమర సేన రెడ్డి, లింగం గౌడ్, లక్ష్మణ్ గౌడ్, బాజే రమేష్, వై వెంకటేశం , దేమే యాదగిరి ,మహేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, లౌడియా రామచందర్ , రమావత్ శ్రీనివాస్, శ్రీకాంత్ గౌడ్ ,నార్లాపూర్ నాగరాజ్, వెంకటాపూర్ భాస్కర్ గౌడ్, బోయిని చంద్రం , రమావత్ రాజు, నరేష్ ,తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఇంచార్జ్ అధికారిగా డాక్టర్ సిహెచ్ ధనరాజ్



నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఇన్చార్జి అధికారిగా డాక్టర్ సిహెచ్ ధనరాజ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ రవీంద్ర నాయక్, జిల్లా కలెక్టర్ మను చౌదరి ఇచ్చిన ఆదేశాల మేరకు బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. వైద్యాధికారిగా సిద్దిపేట జిల్లాలోని లద్దునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య అధికారిగా, ఉమ్మడి వరంగల్ జిల్లాలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్గా విధులు నిర్వహించినట్లు తెలిపారు. ఏడీపీఎచ్ఓగా ప్రమోషన్ పై జనగాంలో విధులు నిర్వహించి, ఇంచార్జ్ డీఎంహెచ్వోగా నిర్మల్లో కరోనా సమయంలో 2020 నుంచి 2024 వరకు పనిచేసినట్లు తెలిపారు. సాధారణ బదిలీల ప్రక్రియలో భాగంగా సిద్దిపేట జిల్లాకు ఇంచార్జి డీఎంఅండ్ హెచ్ఓ గా విధుల్లో చేరినట్లు తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.

మద్దూరు ఎస్ఐగా షేక్ మహబూబ్ బాధ్యతల స్వీకరణ

- నవతెలంగాణ కథనానికి స్పందన



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు పోలీస్ స్టేషన్ అంటేనే ఆసక్తి చూపని ఎస్ఐలు అనే కథనాన్ని నవతెలంగాణ పత్రికలో జూలై 30న ప్రచురించడంతో సిరిసిల్ల, కరీంనగర్, జోన్ డీఐజీ స్పందించి మద్దూరు, పోలీస్ స్టేషన్కు షేక్ మహబూబ్ను ఎస్ఐగా నియమస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో మద్దూరు ఎస్ఐగా షేక్ మహబూబ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు పాటుపడతానని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు మండల ప్రజల ప్రజా ప్రతినిధుల సహకారంతో ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శంకరయ్య, కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన పోరాడుతున్న 'నవతెలంగాణ'



నవతెలంగాణ-గజ్వేల్

ప్రజల పక్షాన నిలబడి నిత్యం ప్రతి అక్షరాన్ని ప్రజల కోసమే నవతెలం గాణలో ప్రచురిస్తున్నారని గజ్వేల్ తహసీల్దార్ శ్రావణ్ కుమార్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గత తొమ్మిది ఏళ్లుగా నవతెలంగాణ అంతకుముందు ప్రజాశక్తిగా ప్రజల మన్నలు పొంది ముందుకు సాగుతుందన్నారు. ఒకపక్క ప్రజా సమస్యలు వెలికితీస్తూ పరిష్కారం దిశగా ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇస్తుందన్నారు. ప్రతిరోజు ప్రజల ముంగిట నవతెలంగాణ ఉంటుందన్నారు. గ్రామాల్లో నిలవన్న సమస్యలపై ప్రతిబింబించేలా కథనాలు అందిస్తుందన్నారు. మునుముందు మరిన్ని మంచి కథనాలు అందించి ఆదరణ పొందాలని ఆశిస్తున్నట్లు చెప్పారు.

పేరు మార్చే ఆలోచన ఉపసంహరించుకోవాలి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హైదరాబాద్ లోని తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును మార్చి సురవరం ప్రతాపరెడ్డి పేరును పెటాలనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనను విరమించుకోవాలని మంగళవారం హుస్నాబాద్ పట్టణంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన వ్యక్త చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యూనివర్సిటీ కి పొట్టి శ్రీరాములు పేరు మీదనే ఉండాలని డిమాండ్ చేశారు. భాష ప్రయుక్త రాష్ట్రాల కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆంధ్ర రాష్ట్ర అవతరణ తన ప్రాణాన్ని సైతం అర్పించిన పొట్టి శ్రీరాములు పేరును ఇలాగే ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పిఎస్టీలు జిల్లా అధ్యక్షురాలు , మహిళా పి ఎస్ టి లు యూత్ అధ్యక్షుడు సోదరీమణులు పాల్గొన్నారు.

విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కావద్దు

- చేర్యాల సీఐ ఎల్. శ్రీను



నవతెలంగాణ-మద్దూరు

విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని, అవసరమైతేనే సోషల్ మీడియా ఉపయోగించాలని చేర్యాల సీఐ ఎల్ .శ్రీను అన్నారు. ఈ సందర్భంగా మద్దూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్, నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ షేక్ మహ బూబ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ సర్వర్, అధ్యాపకులు, హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య, హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్లు స్వప్న ప్రశాంతి, కానిస్టేబుళ్లు కృష్ణ, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ ముందు బైండోవర్

నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని రేబర్తి గ్రామానికి చెందిన ఒగ్గు నర్సాయ్య పై అదే గ్రామానికి చెందిన 11 మంది దాడి చేయడంతో వారిని మద్దూరు తహసీల్దార్ సంజీవ్ కుమార్, ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్ఐ షేక్ మహబూబ్ మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వజ్జల ఉప్పలయ్య బెల్లపు యాదయ్య, ఒగ్గు మల్లేశం, ఒగ్గు ఓజయ్య, శవల్ల బాలమల్లు, ఒగ్గు పెద్ద రాజయ్య, ఈరి నరేష్, ఒగ్గు రవి, బియ్య మహేష్, ఈరి లింగయ్య, ఒగ్గు రమేష్లు ఒగ్గు నర్సాయ్య పై కర్రలతో కొట్టి చంపుతామని బెదిరించారని, అడ్డు వచ్చేనా అతని భార్యను సైతం బూతులు తిట్టడంతో అతని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి తహసీల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు తెలిపారు.

నిబంధనలకు వ్యతిరేకంగా మాస్టర్ మైండ్స్

- ఆర్ స్వామి



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పట్టణ కేంద్రంలోని మాస్టర్ మైండ్స్ పాఠశాలను ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్నారని ఏఐఎస్ యూ జిల్లా నాయకులు ఆర్.స్వామి ఆరోపించారు. మంగళవారం దుబ్బాకలో మాట్లాడుతూ మాస్టర్ మైండ్స్ పాఠశాలలో ఎలాంటి కనీస వసతుల్లేవని, ఫైర్ సేఫ్టీ తదితర ఏర్పాట్లు ఏవి లేవన్నారు. ఏడుకే అనుమతులు ఉంటే ఎనిమిదో తరగతి అడ్మిషన్లు కూడా చేస్తున్నారని, విద్యార్థుల నుంచి భారీ మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు విద్యాశాఖ, జిల్లా ఉన్నతాధికారులు మాస్టర్ మైండ్స్ పాఠశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్యూ దుబ్బాక డివిజన్ నాయకులు మనోహర్, సతీష్, వెంకట్ ఉన్నారు.

నిమ్మ, బత్తాయి, సోయాబీన్ పంటలపై అవగాహన



నవతెలంగాణ-జగదేవ్పూర్

జగదేవపూర్ మండల ంలోని తీగుల్ రైతు వేదిక నందు రైతు సోదరు లకు నిమ్మ, బత్తాయి, సోయాబీన్ పంట ల్లో వచ్చే చీడ, పీడల యాజమా న్యం అనే అంశం మీద హైదరాబాదు నుంచి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విద్యాలయం శాస్త్రవేత్తలు శ్రవణ దృశ్యం మాధ్యమం ద్వారా రైతు సోదరులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త సిహెచ్. రాజ గౌడ, ఉద్యాన పరిశోధన స్థానం కొండమ ల్లేపల్లి, శాస్త్రవేత్త రాజేందర్ రెడ్డి, వ్యవసాయ పరిశోధనా స్థానం ఆదిలాబాద్ రైతులకు అవగాహన కల్పించారు. అలాగే రైతులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మం డల వ్యవసాయ అధికారి వసంత రావు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు శరణ్య, సమత, ఖలీల్, భాను ప్రకాష్, కృష్ణమూర్తి, కిరణ్, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో గొర్రెలు మృత్యువాత



నవతెలంగాణ-మద్దూరు

కుక్కల దాడిలో గొర్రెలు మృత్యువాత పడిన సంఘటన మద్దూరు మండల కేంద్రంలో మంగళవారం చోటుచేసు కుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నంగి చంద్రయ్య, నంగి కొమురయ్య అన్నదమ్ములకు చెందిన గొర్రెల దొడ్డపై కుక్కలు సోమవారం రాత్రి దాడి చేయడంతో కుక్కల దాడిలో 81 గొర్రెలు మృత్యువాత పడినట్లు గ్రామస్తులు తెలిపారు. కుక్కల దాడిలో గొర్రెలు మృత్యువాత పడడంతో గొర్రెల కాపర్లు బోరున విలపించారు. స్థానిక పశు వైద్య అధికారి డాక్టర్ హరికృష్ణ పంచనామ చేశారు. కుక్కల దాడిలో గొర్రెలను కోల్పోయిన గొర్రెల కాపరులను ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని గొర్రెల మేకల పెంపకదారుల సొసైటీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షు ఆలేటి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఎస్ఐకి ఘన సన్మానం



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల ఎస్ఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన పి.నీరేష్ను పోలీస్ స్టేషన్లో కాంగ్రెస్ మహిళా నాయకురాళ్లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఎస్ఐని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోళ్ల రాజేశ్వరి, చేర్యాల పట్టణ అధ్యక్ష రాలు వంగ జయలక్ష్మి, మండల అధ్యక్షురాలు రేకుల పల్లి విజయలక్ష్మి ఉన్నారు.

విద్యుత్ షాక్ తగిలి గేదె మృత్యువాత



నవతెలంగాణ-కొండపాక

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి గేదె మృత్యువాత చెందిన ఘటన మండల పరిధిలోని బందారం గ్రామంలో చోటుచేసు కుంది. గ్రామా నికి చెందిన దుంబాల యదయ్యా గేదెలు మేపు తుండగా ట్రాన్సఫార్మర్ వద్ద విద్యుత్ ఘాత ానికి గురై మృత్యువాత చెందినట్లు బాధితుడు తెలిపారు. సుమారు రూ.70వేల నష్టం జరిగినట్లు బాధితులు వాపోయారు.

శాస్త్రీయంగా ఆలోచించి సమస్యలను పరిష్కరించాలి

- జెడ్పీ హై సూల్, కేజీబీవీ పాఠశాలల తనిఖీ
- పది ఫలితాలలో విద్యార్థులు ప్రతిభ కనబరచాలి
- జిల్లా కలెక్టర్ మను చౌదరి





నవతెలంగాణ-సిద్దిపేట

సైంటిఫిక్(శాస్త్రీయం)గాఆలోచించి సమస్యలను పరిష్కరించే విధంగా విద్యను అభ్యసించాలని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి విద్యార్థులకు సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ జిల్లా కేంద్రంలోని ఇదిరా నగర్ జెడ్పీ హై స్కూల్ను సందర్శించి, విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు పట్టిక, విద్యార్థుల ఓవర్ ఆల్ డెవలప్మెంట్ లెక్కింపు ప్రత్యేక రిజిస్టర్లను పరిశీలించారు. వంటగదిని పరిశీలించి వెయ్యి మందికి పైగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండేటప్పుడు పరిశుభ్రతకు నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అనంతరం సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, రోబోటిక్ ల్యాబ్లను పరిశీలించి విద్యార్థులు చేస్తున్న ప్రయోగాలను, నేర్చుకుంటున్న కంప్యూటర్ విద్యను గమనించి, చేస్తూ నేర్చుకుంటున్న ప్రయోగాలు (యాక్టివిటీస్ బేస్డ్ లర్నింగ్) పద్ధతి చాలా బాగా ఉందని మెచ్చుకొని, ఒక సమస్యను సంపూర్ణంగా పరిష్కరించాలంటే శాస్త్రీయ దృక్పథం చాలా అవసరం అని, పాఠశాలలో చేస్తున్న ప్రయోగాలను నిశితంగా పరిశీలించి కొత్త తరం ఆవిష్కరణలు రూపొందించేలా శాస్త్రీయ ఆలోచన పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. పదవ తరగతిలో విద్యార్థులు మానిటర్ ద్వారా ఇంగ్లీష్ సబ్జెక్టును బోధించడం గమనించి ఇంగ్లీష్ భాష రావాలంటే ప్రతిరోజు కచ్చితంగా ఇంగ్లీషులో సంభాషించాలని, ఇంగ్లీష్ న్యూస్ పేపర్ చదవడం అలవాటు చేసుకోవాలని, లైబ్రరీలో ఉన్న డిక్షనరీలను ఉపయోగించాలని అన్నారు. గణితమును నేర్చుకావడంలో సులభమైన మెలకువలను జిల్లా కలెక్టర్ స్వయంగా విద్యార్థులకు బోర్డు మీద బోధించి గణితం సబ్జెక్టు పై కొంతమంది విద్యార్థులకు ఉండే భయాలను పక్కనపెట్టి కొంచెం మనసుపెట్టి నేర్చుకుంటే సులభంగా గణితం సబ్జెక్టు పై పట్టు సాధించవచ్చు అని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారి రామస్వామి, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కోహెడ

మండలంలోని తంగళ్ళపల్లి కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పనితీరును, ఉపాధ్యాయుల బోధనను గూర్చి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి క్లాస్రూమ్లోకి వెళ్లి విద్యార్థుల పరిజ్ఞానాన్ని పరిశీలించి ఏదైనా సబ్జెక్టు అర్థం కాకపోతే సంబంధిత ఉపాధ్యాయులకు చెప్పాలని విద్యార్థులకు సూచించారు. అలాగే విద్యార్థులను వ్యక్తిగతంగా సామర్థ్యాలను పరిశీలించి, ఏ సబ్జెక్టులలో వెనుకబడి ఉన్నారో గమనించి ప్రతి నెలలో ఒక్కొక్క సబ్జెక్టు చొప్పున అన్ని సబ్జెక్టులపై ప్రత్యేక క్లాస్ తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. సీసీరోడ్, డార్మెంటరీ, దోమలు రాకుండా కిటికీలకు జాలి, కొత్త టాయిలెట్స్, బోర్వెల్, సామూహిక ఇంకుడు గుంత కావాలని ప్రత్యేక అధికారిణి హిమబిందు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా అవసరమైన మౌలిక పరిస్థితులను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. అనంతరం ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యాలయ ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని పిలుపునిచ్చారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ సురేఖ, ఈడబ్ల్యూబీడీసీ ఏఈ సాయి, గ్రామస్థులు పాము శ్రీకాంత్, రఫీ, బండిపల్లి నారాయణ, సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి రమేష్, తదితరులు ఉన్నారు

తనిఖీల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల నమోదు

- సీపీ డాక్టర్ బి. అనురాధ



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్:

సిద్దిపేట పోలీస్ కమీషనరేట్ పరిధిలో స్పెషల్ డ్రైవ్ వాహనాల తనిఖీలు నిర్వహించి 52 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులతో పాటు, నెంబర్ ప్లేట్ లేని మరో 49 మంది పైనా కేసులు నమోదు చేసినట్లు సీపీ డాక్టర్ బి. అనురాధ తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో సోమవారం సాయంత్రం 5 గంటల నుంచి రోడ్డు ప్రమాదాల నివారణ, అక్రమ రవాణా నివారణ కోసం వాహనాల తనిఖీ నిర్వహించి కేసులు నమోదు చేశామన్నారు. ఎవరూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ తనిఖీలలో సీఐలు లక్ష్మీ బాబు, విద్యాసాగర్, ఉపేందర్, శ్రీను, సైదా, లతీఫ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- తొగుట సీఐ షేక్ లతీఫ్



నవతెలంగాణ- రాయపోల్

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గుర్తు తెలియాని వ్యక్తులు చేసే ఫోన్ లింక్లు ఓపెన్ చేయవద్దని తొగుట సీఐ షేక్ లతీఫ్ అన్నారు. సోమవారం రాత్రి పోలీస్ కనువిప్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బ్యాంకు అధికారులమని రుణమాఫీ వస్తుందని కరెంట్ బిల్లు కట్టాలని, కేవైసీ అప్డేట్ చేయాలని, విదేశాలలో మీ పిల్లలు ఉంటే వారి పేరు చెప్పి అక్కడ నేరం చేశారని చెప్పి మోసం కాల్ చేస్తారు. మీకు తెలియని లింకులు పంపిస్తే ఓపెన్ చేయవద్దు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పిల్లల ప్రవర్తనలో ఏమైనా మార్పులు ఉన్నాయా, ఇంటికి ఏమైనా ఆన్లైన్ ద్వారా పార్సల్స్ వస్తున్నాయా ప్రతి ఒక్కటి గమనిస్తూ ఉండాలని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లల ప్రవర్తనలో ఏవైనా మార్పులు ఉంటే ఎలాంటి అనుమానం వచ్చిన వెంటనే పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని తెలిపారు. యువతి యువకులను గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాల బారిన పడకుండా కాపాడుకోవలసిన బాధ్యత తల్లిదండ్రుల పై ఉందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అట్టి వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. పోలీస్ కళా బృందం కనువిప్పు ద్వారా మూఢనమ్మకాల పై మద్యం తాగడం వల్ల కలిగే నష్టాలు, కుటుంబ కలహాలు, పేకాట ఆడుట వలన కుటుంబలో జరుగుతున్న పరిణామాలను, వరకట్నం వలన జరుగుతున్న సంఘటనలు, ఆత్మహత్యలు, వృద్ధులైన తల్లిదండ్రులను మంచిగా చూసుకోవాలి. డ్రైవింగ్ లైసెన్స్, షీ టీమ్స్ జరుగుతున్న సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్, కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు రవి, రవీందర్, ఎల్లయ్య, తిరుమలయ్య భార్గవి, రవీందర్, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ పట్ల సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

- అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బుడిగే మహేష్



నవతెలంగాణ-ములుగు

సిద్దిపేట జిల్లా ములుగు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి, మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, ఎస్సీ వర్గీకరణ పట్ల సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయమని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బుడిగే మహేష్ అన్నారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ అన్యాయం మీద న్యాయం, అధర్మం మీద ధర్మం, అసత్యం మీద సత్యం, అపజయం మీద జయం గెలిచిందని ఇది చారిత్రకమైన తీర్పు అని అన్నారు. ఈ తీర్పు సామజిక న్యాయాన్ని, రాజ్యాంగ స్పూర్తిని నిలబెట్టిందని, ముప్పై ఏళ్లుగా ఉద్యమాన్ని నిలబెట్టుకుంటూ వచ్చిన మంద కృష్ణ మాదిగ సంకల్పానికి జేజేలని అన్నారు. ఎన్నో మార్గాల ద్వారా ఉద్యమాన్ని ఎక్కడికి చేర్చాల్లో అక్కడికి చేర్చి ఎక్కడ పరిష్కారం కావాలో అక్కడ విజయాన్ని సాధించేలా చేసిన వ్యూహాత్మక నాయకత్వం ఆయనకు పాలాభిషేకం పూలమాలలతో హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పొట్టి రవీందర్, రాములు శివుడు, లక్ష్మణ్, రాజు, నరేందర్, బాబు, యాదగిరి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్, గద్దర్లకు ఘనంగా నివాళి



నవ తెలంగాణ-గజ్వేల్

ప్రొఫెసర్ జయశంకర్ 90వ జయంతిని పురస్కరించుకొని జయశంకర్, ప్రజా గాయకుడు ప్రజా యుద్ధనౌక గద్దర్ చిత్రాలను సబ్బుబిళ్ళ మీద అద్భుతంగా చిత్రించి రామకోటి రామరాజు ఘన నివాళులు అర్పించారు. మంగళవారం జయశంకర్ జయంతి కాగా, ప్రజా గాయకుడు ప్రజా యుద్ధనౌక గద్దర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా చిత్రాలను గజ్వేల్కు చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు చిత్రీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు జయశంకర్ అన్నారు. తెలంగాణ భావజాల వ్యాప్తికి జీవితాంతం కృషి చేసిన వ్యక్తి, సూర్యచంద్రులు ఉన్నంతవరకు తెలంగాణ సమాజం మర్చిపోదు అని అన్నారు. అదేవిధంగా తన గొంతుతో ప్రపంచాన్ని చాటిన ప్రజాయుద్ధ నౌక గద్దర్ను ప్రజలు మర్చిపోలేరున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో సూచనలు, సలహాలు ఉద్యమానికి పదం పెట్టిన జయశంకర్ అయితే తన గొంతుతో తెలంగాణ రాష్ట్రా ఉద్యమానికి ఊపిరి పోసిన గద్దర్ అని అన్నారు.

రైతు బీమా పథకానికి దరఖాస్తు గడువు పెంపు



నవతెలంగాణ-మద్దూరు

రైతు బీమా పథకానికి ఆగస్టు 7 తేదీ వరకు ప్రభుత్వం దరఖాస్తు గడువును పెంచినట్లు మండల వ్యవసాయ అధికారి బి రామకృష్ణ మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 28లోగా పట్టదార్ పాసుబుక్ వచ్చిన రైతులు, గతంలో పాసాబుక్ ఉండి భీమా పథకానికి దరఖాస్తు చేసుకొని రైతులు అందరూ ఈ నెల 7వ తేది వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మద్దూరు మండల వ్యవసాయ విస్తరణ అధికారులు రాకేష్, అఖిల్, అనుష, కల్పన, రాధిక, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల



రైతు బీమా కోసం దరఖా స్తులు చేసుకో వడానికి రాష్ట్ర ప్రభుత్వం నేటి(బు ధవారం) వరకు పొడిగిం చినట్లు చేర్యాల మండల వ్యవసాయ శాఖ అధికారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలో ఎవరైనా రైతులు దరఖాస్తులు చేసుకోని యెడల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దరఖాస్తులను ఏఈఓలకు అందజేయాలని తెలిపారు .

తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష





నవతెలంగాణ-నంగునూరు

సురభి వైద్య కళాశాల అనుబంధ ఆసుపత్రైన సురభి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, సురభి నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాలమాకుల గ్రామంలో తల్లిపాల వారోత్సవం కార్యక్రమం చేపట్టారు. తల్లి పాల ఆవశ్యకత, ప్రాముఖ్యత, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా అక్కడికి విచ్చేసిన గర్భిణీ స్త్రీలు, బాలింతలకు తెలియజేశారు. తల్లులకు డ్రైఫ్రూట్స్, పండ్లను అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీఈఓ డా.ప్రవీణ్ కుమార్, కమ్యూనిటీ మెడిసిన్ హెచ్ఓడీ డా.సాయి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బతాయి, ఏఓ అమృత్ పాల్ సింగ్, పీఆర్ఓ పర్వరాములు, రాజేష్, గ్రామ సెక్రటరీ ప్రణీత, ఏఈఓ అశోక్, మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచ్, వార్డు సభ్యులు, అధ్యాపకులు, నర్సింగ్ కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

తల్లిపాలు బిడ్డకు శ్రీరామ రక్షల పనిచేస్తుందని గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ సాయి కిరణ్ అన్నారు. మంగళవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ గజ్వేల్లో తల్లిపాల వారోత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించమన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవజాత శిశువులకు తల్లిపాలే శ్రేష్టమన్నారు. తల్లి పాలు బిడ్డల ఆరోగ్యానికి శ్రీరామరక్ష అన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు పట్టించాలని అంతరాలను తొలగించి తల్లిపాల ప్రాముఖ్యతను చాటుదామన్నారు. మొదటి ఆరు నెలలకు తల్లిపాలు మాత్రమే పట్టించాలని తల్లిపాలు ముద్దు, డబ్బా పాలు వద్దు అనే నినాదంతో డాక్టర్ సాయి కిరణ్ పిలుపునిచ్చారు. తల్లి పాలు పుట్టిన బిడ్డకు వెంటనే పట్టించాలని తద్వారా బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అనంతరంముఖ్యఅతిథిగా పాల్గొన్న సీడీపీఓ సరిత మాట్లాడుతూ ఆధునిక సమాజంలో కొంతమంది మహిళలు అమ్మపాలను శిశువులకు అందించేందుకు వెనుకంజ వేస్తున్నారన్నారు. తల్లిపాలు శిశువుకు అమృతతుల్యమన్నారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లికి శిశువుకు అనుబంధం ఏర్పడుతుందన్నారు. తల్లిపాలులో అనేక రకాలైనటువంటి పోషక విలువలు పాప ఎదుగుదలకు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ శ్రీలక్ష్మి, నర్సింగ్ సూపరింటెండెంట్ సువర్ణ హెడ్, డాక్టర్ త్రివేణి, శారద, జగదాంబ,ఐసీఎస్. మెహరాజ్ భాను, నర్సింగ్ ఆఫీసర్స్ పల్లవి, సరిత, శ్రీలత, కార్యక్రమ వాక్యాతగా ఫార్మసిస్టు నరసింహులు, హెల్త్ అసిస్టెంట్ దేవసాని వాసుదేవ్, నాగరాజు, ల్యాబ్ టెక్నీషియన్ రాము, లైన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు ఏ. మల్లేష్ గౌడ్, పరమేశ్వర్ చారి, క్యాషియర్ సత్యనారాయణ, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘంలో సభ్యత్వం కోసం రైతుల ఆందోళన



నవతెలంగాణ-కొండపాక

కొండపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యత్వం ఇవ్వాలంటూ మంగళవారం రోజున రైతులు ఆందోళనకు దిగారు. సహకార సంఘం వద్దకు వచ్చిన రైతులు సంఘం సీఈవో రాజును సభ్యత్వం ఇవ్వాలని కోరగా, తన పరిధిలో లేదని, చైర్మెన్ చెబితేనే సభ్యత్వం ఇస్తానని తెలిపారు. దీంతో ఆగ్రహించిన రైతులు వ్యవసాయ ఉండి, పట్టాదారు పాసుపుస్తకం ఉన్న ప్రతి రైతుకు సభ్యత్వం ఇవ్వాలని నిబంధన ఉన్న ఎందుకు ఇవ్వడంలేదని నిలదీశారు. సభ్యత్వం కోసం దరఖాస్తు చేసి నెలలు గడుస్తున్న ఎందుకు ఇవ్వడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు అనుకూలంగా ఉన్న కొంతమందికి సభ్యత్వం ఇస్తూ మిగతా రైతులకు ఎందుకు ఇవ్వడం లేదు అని సీఈఓను నిలదీశారు. పై విషయం జిల్లా సహకార సంఘం అధికారి కరుణకు ఫోన్ ద్వారా సమాచారం అందజేశారు. అనంతరం సీఈఓకు వినతి పత్రం అందజేశారు.

దరఖాస్తులు స్వీకరించాలి
-డీసీఓ కరుణ

అర్హులైన ప్రతి రైతు నుంచి సహకార సంఘం సభ్యత్వం కోసం దరఖాస్తులు స్వీకరించాలని సీఈఓ రాజును డీసీఓ ఆదేశించారు. రెండు మూడు రోజుల్లో అందుకు సంబంధించిన నియమ నిబంధనలు, పూర్తిస్థాయి ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు.

విద్యార్థులకు డమ్మీ ఆయుధాలు



నవతెలంగాణ-కొండపాక

కుకునూరు పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల క్రమశిక్షణలో భాగంగా పరేడు, కవాతు నిర్వహించడానికి కావలసిన డమ్మీ ఆయుధాలను, పరేడు సామాగ్రిని కుకునూరు పల్లి మాజీ సర్పంచ్ జయంతి నరేందర్ సుమారు రూ.70 వేలు వెచ్చించి పాఠశాల విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తొగుట సీఐ లతీఫ్ కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడతూ విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాలు చేయడం పట్ల భవిష్యత్తులో గొప్ప పోలీస్ ఆఫీసర్లుగా ఎదుగవచ్చని అన్నారు. సైనిక్ స్కూల్, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఈ పాఠశాల ఉంది అని కొనియాడారు. మేము కూడా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకొని ఈ స్థాయికి ఎదిగాము అని గుర్తు చేశారు. పోల్కంపల్లి జయంతి నరేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా జెడ్పీహెచ్ఎస్ కుకునూరుపల్లి విద్యార్థుల చేత పరేడ్, కవాతు నిర్వహించడానికి అన్నివేళలా సాయ, సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

మెదక్ జిల్లాకు గద్దర్ పేరు పెట్టాలి

- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

తన గొంతు ద్వారా తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషిచేసిన మెదక్ జిల్లా బిడ్డ ప్రజాయుద్ధనౌక గద్దర్ పేరును మెదక్ జిల్లా కు పెట్టాలని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అన్నారు. మంగళవారం గద్దర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన ఇంటిలో గద్దర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గానికి తూప్రాన్ చెందిన గద్దర్ మెతుకు సీమలో పుట్టడం తమ అదృష్టం అన్నారు. గొంతు ద్వారా ప్రపంచాన్ని చాటిన ఆయనకు ప్రభుత్వం గౌరవించి మెదక్ జిల్లాకు గద్దర్ పేరును పెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఆయన భావాలు, ఆశయాలను కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తుందని గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన కుటుంబానికి సీఎం రేవంత్ రెడ్డి టికెట్ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ప్రజా ఉద్యమాలకు ఊపిరి పోయడమే కాకుండా తెలంగాణ రాష్ట్ర సాధనలో తన గొంతు కీలకంగా పనిచేసి రాష్ట్ర సాధనలో తన వంతు పాత్రను పాటల ద్వారా పోషించినట్టు పేర్కొన్నారు. ఆయన కుటుంబానికి అండదండలు కాంగ్రెస్ పార్టీ అందించి ందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్, సర్దార్ ఖాన్,నాయకులు నక్క రాములు గౌడ్, సుభాష్ చంద్రబోస్, శివారెడ్డి, సత్యనారాయణ, మాజీ ఎంపీపీ మోహన్, తదితరులు పాల్గొన్నా రు.

ముందస్తు టీకాలతోనే ఆరోగ్యం



నవతెలంగాణ-జగదేవ్పూర్

ముందస్తు టీకాలతోనే సన్న జీవాలకు మంచి ఆరోగ్యం సిద్ధిస్తోందని మండల పశువైద్యాధికారిని శ్వేత అన్నారు. మండల పరిధిలోని నబినగర్లో మంగళవారం నీలి నాలుక (బ్లూ టంగ్) టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి శ్వేతా మాట్లాడుతూ కాలానుగుణంగా సోకే సన్న జీవాల వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మండల వ్యాప్తంగా ఈ టీకాల కార్యక్రమం కొనసాగుతుందని, ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలో 750 జీవాలకు టీకాలు వేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ శ్రీనివాస్, ఓఎస్ హరిప్రసాద్ రైతులు లింగం, బిక్షపతి, ఐలయ్య శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

ఉద్యన విశ్వవిద్యాలయంలో జయశంకర్ జయంతి

నవతెలంగాణ- ములుగు



సిద్దిపేట జిల్లా ములుగు మండలంలోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యనా విశ్వవిద్యాలయం ప్రధాన కార్యాలయంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 90వ జయంతి ఉత్సవాలను విశ్వవిద్యాలయం ఉపకులపతి డా.నీరజా ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉపకులపతి డా.నీరజ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ ఉద్యమ నేతగా, విద్యావేత్తగా తెలంగాణ సాధనకై తన జీవితాన్ని త్యాగం చేశారని, తెలంగాణ భావజాలాన్ని ప్రజలందరిలోకి తీసుకెళ్లారని ప్రొఫెసర్ జయశంకర్‌జీవితాన్ని ఉదాహరణగా వివరించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రూపొందించిన పాటలు ఎంతో స్ఫూర్తినిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా. కిరణ్ కుమార్, డా.రాజశేఖర్, డా.శ్రీనివాస, బి.నాగేశ్వర్ రెడ్డి, బోధన, బోధ నేతరా సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..........

మతిస్థిమితం లేని వృద్ధుడిని కుటుంబ సభ్యులకు అప్పగింత

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



మతిస్థిమితం సరిగా లేక ఓ వృద్ధుడు హుస్నాబాద్‌లో సంచరిస్తున్న విషయం తెలుసుకున్న హుస్నాబాద్ సిఐ శ్రీనివాస్ మానవతా హృదయంతో వెంటనే స్పందించి ఏఎస్సై మల్లేశంకు వృద్ధుడి ఆచూకీ తెలుసుకోమని ఆదేశించారు. సీఐ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఏఎస్సై మల్లేశం వృద్ధుడి ఫోటోను వాట్సప్ సోషల్ మీడియా గ్రూపులలో పంపి త్వరితగతిన వృద్ధుడి కుటుంబీకుల వివరాలు తెలుసుకున్నారు. వృద్ధుడి పేరు పల్లె శంకరయ్య (80) కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం జూపాక గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు . కుటుంబీకులను పిలిపించి వృద్ధుడిని అప్పగించారు. వృద్ధుడిని గుర్తించి కుటుంబ సభ్యులకు త్వరితగతిన అప్పగించడంలో మానవతా హృదయంతో స్పందించిన సీఐ శ్రీనివాస్ ఉదారత పట్ల పట్టణ ప్రజలు, ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.

ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రొ.జయశంకర్..

పూలతో నివాలర్పించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

నవతెలంగాణ-బెజ్జంకి



తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాతగా రాష్ట్ర ప్రజల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న అచార్య ప్రొఫెసర్ జయశంకర్ అని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కొనియాడారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని ఎంపీడీఓ కడవెర్గు ప్రవీన్‌తో కలిసి జయశంకర్ చిత్ర పటానికి పూలతో నివాళులర్పించారు. అనంతరం అయా గ్రామాల్లోని 92 మంది లబ్దిదారులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ రూ.24,52,500 సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి,పీఆర్ ఏఈ సమ్మయ్య, నాయకులు రత్నాకర్ రెడ్డి, దామోదర్, విభాగాల నాయకులు, ఆయా గ్రామాల కార్యకర్తలు హజరయ్యారు.

బాలికల ప్రభుత్వోన్నత పాఠశాల సందర్శన..

మండల కేంద్రంలోని బాలికల ప్రభుత్వోన్నత పాఠశాలను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అకస్మికంగా సందర్శించి పరిసరాలను పరిశీలించారు. స్వచ్ఛదనం..పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో బోధన సిబ్బంది, విద్యార్థులలతో కలిసి ఎమ్మెల్యే మొక్కను నాటారు. పాఠశాలలో విద్యాబోధన, సౌకర్యాలు, పదవ తరగతిలో ఉత్తీర్ణత శాతం వివరాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. పాఠశాల అవరణంలో అంగన్వాడీ భవనాల నిర్మాణానికి సహకరించాలని బోధన సిబ్బందికి సూచించారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ.

మండల పరిధిలోని గూడెం,బేగంపేట, వడ్లూర్ గ్రామాలకు చెందిన మహంకాలి దుర్గయ్య,రాగి రవి,పులి శ్రీనివాస్ ఇటీవల మృతిచెందిన విషయం విధితమే. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్ల ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

కొత్త రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలి.

సీపీఐ(ఎం) సిద్దిపేట అర్బన్ మండల కార్యదర్శి చొప్పరి రవికుమార్ డిమాండ్.



నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అర్హులైన వారందరికీ కొత్తగా వితంతు వృద్ధాప్య వికలాంగుల పెన్షన్ ఇవ్వాలని, కొత్తగా పెళ్లయిన వారికి రేషన్ కార్డు లేని వారికి కొత్తగా రేషన్ కార్డు ఇవ్వాలని సీపీఐ(ఎం) సిద్దిపేట అర్బన్ మండల కార్యదర్శి చొప్పరి రవికుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం సిద్దిపేట అర్బన్ మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం రవికుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇండ్ల స్థలం లేని వారికి ఇంటి స్థలం ఇస్తామని, ఇంటి స్థలం ఉన్న వారికి మూడు లక్షల ఇంటి నిర్మాణానికి చెల్లిస్తామని పేర్కొని, ఆ హామీ అమలు కోసం బడ్జెట్లో ఒక్క రూపాయి కేటాయించకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు పేదలను మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం మోసగించిందన్నారు. అలాగే పెన్షన్లు పెంచి ఇస్తామని హామీ ఇచ్చి, కొత్త పెన్షన్లు పూసే ఎత్తలేదని ఇప్పటికే వితంతువులు వికలాంగులు వృద్ధాప్యం చెందినవారు వందల సంఖ్యలో ఉన్నారని, వారందని గుర్తించి వారికి పెన్షన్ అందే విధంగా చూడాలన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలు కొత్తగా రేషన్ కార్డులు ఇవ్వలేదని దాంతో అర్హత ఉన్నా కూడా సంక్షేమ ఫలాలకు నోచుకోలేకపోయారన్నారు. వెంటనే కొత్త రేషన్ కార్డులకు కాంగ్రెస్ ప్రభుత్వం అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు అభిషేక్, దండు లక్ష్మి, మంజుల, సుజాత, రజిని, లక్ష్మి, రాజేశ్వరి పాల్గొన్నారు.

గంజాయి, గుట్కా మత్తు పదార్థాలు అమ్మితే చర్యలు తప్పవు

మర్కుక్ ఎస్ఐ ఓ.దామోదర్

నవతెలంగాణ-మర్కుక్



ప్రభుత్వం నిషేధించిన గంజాయి, గుట్కా, మత్తు పదార్థాలు పాన్ షాపులు, కిరాణా షాపుల్లో అమ్మితే కఠిన చర్యలు తప్పవని మర్కుక్ ఎస్ఐ ఓ.దామోదర్ హెచ్చరించారు. మంగళవారం మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ పరిస్థితులను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఒక సీసీ కెమెరా 100 మందితో సమానమన్నారు. దొంగతనాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు.

కోమటి చెరువు కట్టమీద జయశంకర్ జయంతి

నవ తెలంగాణ-సిద్దిపేట



కోమటి చెరువు కట్టమీద తెలంగాణ రాష్ట్ర టూరిజం శాఖ సిద్దిపేట యూనిట్ మేనేజర్ ఎం గంగారం ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జయశంకర్, తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలమాలలను వేసి గంగారం నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట కోమటి చెరువు యూనిట్ పర్యాటకశాఖ సిబ్బందితోపాటు, సిద్దిపేట మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

నవ తెలంగాణ-రాయపోల్



గ్రామాలలో నేరాలు నియంత్రించడానికి శాంతి భద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తొగుట సీఐ షేక్ లతీఫ్ అన్నారు. సోమవారం సాయంత్రం రాయపోల్ మండలం వీరారెడ్డి పల్లి గ్రామంలో ప్రజలకు సీసీ కెమెరాలు, సైబర్ నేరాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరాలను నియంత్రించవచ్చునని, గ్రామ ప్రజలందరూ ముందుకు వచ్చి కెమెరాల ఏర్పాటులో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా పిల్లలు, యువత మత్తు పదార్థాలైన గంజాయి, మద్యం వంటి వాటి జోలికి వెళ్లకూడదని, ఎవరైనా గ్రామంలో గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలు సేవించినట్లైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని తెలిపారు. ఈ మధ్య కాలంలో సైబర్ నేరాలు అధికం అవుతున్న తరుణంలో ప్రజలందరూ అప్రమత్తతతో ఉండాలని, తెలియని వ్యక్తులకు బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటిపిలు చెప్పరాదని, తెలియని లింక్ లు క్లిక్ చేయకూడదని, సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని పోస్ట్ చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ఎస్ఐ విక్కుర్తి రఘుపతి పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



రేషన్ బియ్యం ఇట్లా వస్తే ఎట్లా తినేది...?



- ఉచిత బియ్యం రంగు మార్పు
- ఎరుపు పసుపు కలర్ తో రేషన్ షాపుల్లో
- తినలేని పరిస్థితిలో లబ్ధిదారులు

నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

ప్రజలకు పంపిణీ చేసే పౌర సరఫరాలో ఎర్రటి రంగు, ముక్కిన బియ్యం దర్శనమిస్తున్నాయి. వండితే నోట్లో పెట్టలేని విధంగా ఉన్నాయి. రేషన్ షాపులకు వచ్చిన లబ్ధిదారులు ఈ బియ్యం ఎలా తినాలనే సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో పలుచోట్ల రేషన్ షాపులకు వచ్చిన బియ్యం నాసిరకంగా ఉండటంతో ప్రజలు తీసుకెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారు. అన్ని పరీక్షలు జరిపిన తర్వాత వచ్చే రేషన్ బియ్యం, షాప్‌లకు ఎలా వచ్చిందో అధికార యంత్రాంగానికే తెలియాలని ప్రజలు వాపోతున్నారు. సిద్దిపేట జిల్లాలో ప్రతి నెల 5,710 మెట్రిక్ టన్నుల బియ్యం 684 రేషన్ షాపుల ద్వారా తెలుపు, అంత్యోదయ, అన్నపూర్ణ కార్డు లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నారు. ప్రతి మనిషికి ఆరు కిలోల చొప్పున ప్రభుత్వం పంపిణీ చేసే బియ్యం పేదలకు ప్రధాన ఆధారం. ఒక నెల బియ్యం పంపిణీ చేయకున్నా పస్తులు ఉండే కుటుంబాలు జిల్లాలో అనేకం ఉన్నాయి. ప్రధానంగా పెరిగిన బియ్యం ధరల మూలంగా అత్యధిక మంది నిరుపేదలు రేషన్ బియ్యం పైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఒకటో తేదీ నుంచి 15 వరకు పంపిణీ చేసే బియ్యాన్ని తీసుకునేందుకు షాప్‌ల వద్ద నిరుపేదలు క్యూలు కడతారు.

చూస్తేనే తినలేని విధంగా రేషన్ బియ్యం..!

జిల్లాల్లో 684 రేషన్ షాప్‌లకు ప్రభుత్వం పంపిణీ చేసిన బియ్యం చాలా షాప్‌లకు నాసిరకంగా వచ్చాయి. జిల్లాలో కొండపాక, కుకునూరుపల్లి, గజ్వేల్, జగదేవపూర్, వర్గాల, ములుగు, రాయపోల్, మండలాల్లో ఎర్రగా, ముక్కిన, నూకల విధంగా ఉన్న బియ్యం సరఫరా అయ్యాయి. అలాగే ఉమ్మడి జిల్లాలోని చేగుంట మండలం ఇబ్రహీంపూర్, ఉల్లి తిమ్మాయిపల్లి, రెడ్డిపల్లి, కొండాపూర్‌తో పాటు జిల్లా పరిధిలోని నర్సాపూర్, రామాయంపేట, చిన్న శంకరంపేట, కొల్చారం తదితర మండలాల పరిధిలోని రేషన్ షాప్‌లకు నాసిరకంగా రేషన్ బియ్యం వచ్చాయి. పౌర సరఫరా శాఖ పంపిణీ చేసిన బియ్యం సంచులు విప్పిన కొద్ది అందులో నాసిరకం బియ్యం రావడం మూలంగా వాటిని తీసుకోవడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని షాప్‌ల్లో ఇచ్చిన బియ్యం తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. వచ్చిన బియ్యం పూర్తిగా నాసిరకంగా ఉండడంతో వాటిని ఎలా తినాలి అనే సందేహం ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ముక్కిన, నూకలు, ఎర్ర రంగు ఉన్న బియ్యాన్ని ఇస్తే ఎలా తీసుకువెళ్లాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జిల్లాలో దాదాపు 300 రేషన్ షాపులకు నాసిరకం బియ్యం సరఫరా అయినట్టు డీలర్‌లే చెబుతున్నారు. కొన్ని షాపుల వద్ద ప్రజలు ఇలాంటి బియ్యంను ప్రభుత్వం ఎలా సరఫరా చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాసిరకం బియ్యం మాకు వద్దని కొన్ని గ్రామాల్లో ప్రజలు నిరాకరిస్తున్నారు.



నాసిరకం బియ్యం ఎక్కడివి..!

ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసే బియ్యం ప్రతి నెల పక్కగా సరఫరా చేస్తుంది. కానీ ఆగస్టు మాసం కోసం పంపిణీ చేసిన బియ్యం నాసిరకంగా ఉండడంపై ప్రజల నుంచి ఆగ్రహం వ్యక్తం అవుతుంది. అన్ని పరీక్షలు చేసి షాప్‌లకు పంపించే బియ్యం కొన్ని షాప్‌లకు మాత్రం నాసిరకంగా ఎలా వచ్చిందన్న అనుమానాలు కలుగుతున్నాయి. సివిల్ సప్లై గోదాంల నుంచి వచ్చాయా లేక మధ్యలో ఏవైనా మార్పు జరిగిందా అనే అనుమానాలు కలుగుతున్నాయి. జరిగిన లోపాలపై అధికారులు స్పందించి నాసిరకం బియ్యం మార్చి నాణ్యమైన బియ్యం అందించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజా పంపిణీలో సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరిస్తాం

సివిల్ సప్లై జిల్లా అధికారి తనుజ



జిల్లాలో ముక్కిన ఎరుపు రంగులో వస్తున్న బియ్యంపై సివిల్ సప్లై జిల్లా అధికారి తనూజను వివరణ కోరగా ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి సమస్య ఉన్న క్షణాల్లో పరిష్కారం చేస్తామన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రస్తుతం పటిష్ఠంగా ఎలాంటి అవకతవకలు లేకుండా నడుస్తుంది. ఈపాస్ విధానంతో ప్రతి లబ్ధిదారునికి బియ్యం పంపిణీ సక్రమంగా జరుగుతుంది. ఏ సమస్యలున్నా నేరుగా నన్ను సంప్రదించవచ్చు.

ఎన్ని సార్లు కడిగినా వాసన పోవడం లేదు

పోచమ్మ జగదేవపూర్ మండల వెంకటాపూర్

నాకు తెల్లరేషన్ అంత్యోదయ కార్డు ఉంది. మా కుటుంబానికి ప్రతి నెలా 35కిలోల రేషన్ బియ్యం వస్తున్నాయి. మేము ఆ బియ్యాన్నే వండుకొని తింటాం. కొన్ని నెలలుగా ప్రభుత్వం ఇస్తున్న రేషన్ బియ్యం ఎర్ర, పసుపుగా వస్తున్నాయి. ఎన్ని మార్లు కడిగినా రంగు పోకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. గత ప్రభుత్వంలో రేషన్ బియ్యం మంచిగా ఉండేవి. ఇప్పుడు రంగుమారిన బియ్యం వస్తుండడంతో మాలాంటి పేదలు అన్నం వండుకోలేక ఇబ్బందులు పడుతున్నాం. ఈ విషయమై డీలర్లను అడిగితే ప్రభుత్వం ఏవి పంపితే అవే ఇస్తామని, ముక్కు బెట్టి ఇవ్వాల్సిన అవసరం మాకేందని అంటున్నారు. ఇలాంటి బియ్యం ఎందుకు వస్తున్నాయో అధికారులు విచారణ చేసి నాణ్యమైన బియ్యం అందేలా చూడాలి.

స్వగ్రామానికి చేరుకున్న సాయి రోహిత్ మృతదేహం

- అమెరికాలో అనుమానాస్పదంగా మృతి
- మృతదేహం వద్ద నివాళులర్పించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మద్దూరు



దూల్మిట్ట మండలంలోని కూటిగల్ గ్రామానికి చెందిన తుషాలపురం సాయి రోహిత్(23) అమెరికాలో ఉన్నత చదువులకై వెళ్లి జూలై 24న అనుమానాస్పదంగా మృతి చెందాడు. 14 రోజుల తర్వాత మంగళవారం స్వగ్రామమైన కూటిగల్ గ్రామానికి సాయి రోహిత్ మృతదేహం చేరుకుంది. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. అమెరికా నుంచి విగతజీవిగా వచ్చిన తన కొడుకును చూసి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు గుండెలు అవిసెల ఏడ్చారు. సాయి రోహిత్ మృతదేహం కూటిగల్‌కు రావడంతో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మృతదేహం వద్ద పూలమాలల ఉంచి నివాళులర్పించారు. తుషాలపురం మంగవ్వ-మహదేవులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. వీరిలో పెద్ద కుమారుడు సాయి రోహిత్. హైదరాబాదులోని సివిఆర్ కాలేజీలో 2022లో బీటెక్ పూర్తి చేశాడు. గత ఏడాది డిసెంబర్ 20న ఎమ్మెస్సీ చదివేందుకు సాయి రోహిత్ అమెరికాకు వెళ్లాడు. వాషింగ్టన్ సియోటెల్‌లోని యూనివర్సిటీ ఆఫ్ బిసోర్సి కాలేజీలో యూనియన్ బ్రాంచ్‌లో ఎమ్మెస్సీ చదువుతున్నాడు. అమెరికాలో నలుగురు స్నేహితులతో కలిసి ఉంటూ చదువుకుంటున్నాడు. జూలై 22న సాయంత్రం ఐదు గంటలకు బయటకు వెళ్లి తిరిగి క్యాబ్‌లో రూమ్‌కు వస్తు కొంత దూరం రాగానే మరో క్యాబ్‌లోకి మారాడు. అప్పటి నుంచి రూమ్‌కు రాకపోవడంతో సాయి రోహిత్ స్నేహితులు అవినాష్ అక్కడి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) వారి సహాయం తో సాయి రోహిత్ ఆచూకీ కోసం వివిధ ప్రాంతాల్లో వెతికారు. జూలై 24న సమనుష్ సరస్సులో సాయి రోహిత్ మృతదేహం లభ్యం అయింది. అనుమానస్పదంగా మృతి చెందడంతో జూలై 25న సాయి రోహిత్ మృతి చెందిన విషయాన్ని స్నేహితులు కూటిగల్‌లో కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఉన్నత చదువులకై వెళ్లిన కొడుకు విగత జీవితం గ్రామానికి రావడం ఆ తల్లిదండ్రులకు కడుపుకోతను మిగిల్చింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బద్దపడగ కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మంద యాదగిరి, మాజీ సర్పంచ్ దోమ బాలమణి బాలకృష్ణ, తదితరులు అంత్యక్రియలలో పాల్గొన్నారు.

త్వరలో ఉద్యోగులకు మంచి పీఆర్సీ ఇప్పిస్తాం

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి

నవతెలంగాణ -పాపన్నపేట



రైతు రుణ మాఫీ పూర్తి కాగానే ఉద్యోగులకు మంచి పీఆర్సీ ఇప్పిస్తామని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన పాపన్నపేటలో ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు చెన్నమొల్ల కిషన్ పదవి విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పీఆర్టీయు ముందు ఉంటుందని అన్నారు. దసరా దీపావళి కానుకగా ఉద్యోగులకు మూడు డీఎ లు ఇప్పిస్తామన్నారు. త్వరలో పిఎస్ హెచ్ ఎం పోస్టుల భర్తీ కూడా చేయిస్తామని ఆయన వెల్లడించారు. ప్రతి పాఠశాల లో స్కవేంజర్ ఏర్పాటు కు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, అదేవిధంగా పాఠశాలకు ఉచిత కరెంటు అందించడానికి ప్రభుత్వం నిర్ణయించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఉపాధ్యాయుల సమస్య లను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్నోళ్ల శశిధర్ రెడ్డి , పి ఆర్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, డిఎస్ఓ రాజిరెడ్డి, మండల విద్యాధికారి నీలకంఠం, పత్రికా సంపాదక సభ్యుడు వెంకటరామిరెడ్డి, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ కార్యదర్శి సుంకరి కృష్ణ మండల విశ్రాంత విద్యాధికా రి మోహన్ రాజ్ మండల ప్రధాన కార్యదర్శి పంతులు రాజు పాపన్నపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ ప్రధానోపాధ్యాయులు సురేందర్ గౌడ్, ఆకుల రామ కిషన్ తదితరులు పాల్గొన్నారు

పదోన్నతుల ద్వారా ఉపాధ్యాయులకు ఎంతో మేలు

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రగోతం రెడ్డి

నవ తెలంగాణ-సిద్దిపేట



పదోన్నతుల ద్వారా ఉపాధ్యాయులకు ఎంతో మేలు జరిగిందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రగోతం రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ ఇందిరానగర్, మల్టీపర్పస్ హై స్కూల్, బాలికల ఉన్నత పాఠశాల, పారిపల్లి పాఠశాలల్లో 2024 సంవత్సరం పిఆర్‌టియు టిఎస్ సభ్యత్వ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన బదిలీలు, పదోన్నతులలో ద్వారా ఉపాధ్యాయులకు ఎంతో మేలు జరిగిందని, ఎస్‌జిటి, భాషా పండితులకు, పి ఈటి, స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతులు కూడా కల్పించడం జరిగిందన్నారు. రెండు మూడు రోజుల్లో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కూడా పదోన్నతులు కల్పించబడతాయని, రిలీవ్ కానీ ఎస్ జి టి లను ను కూడా త్వరలోనే విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ఆగస్టు 15 తర్వాత పెండింగ్‌లో ఉన్న కరువు భత్యములను, పిఆర్సి కూడా ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. గతంలోనే శాంక్షన్ అయిన పిఎస్ హెచ్‌ఎం పోస్టులలో ఎస్జీటీలకు ప్రమోషన్లు ఇప్పించడం జరుగుతుందన్నారు. పాఠశాలలో మౌలిక వసతులైన ఉచిత విద్యుత్ బిల్లులు, అలాగే పారిశుధ్య కార్మికులను నియమించుకోవడానికి ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. ఈ సభ్యత్వ కార్యక్రమంలో పిఆర్టియు సిద్దిపేట జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి మల్లు గారి ఇంద్రసేనారెడ్డి, సిద్దిపేట పట్టణ శాఖ అధ్యక్షులు వై మల్లారెడ్డి, రాష్ట్ర బాధ్యులు బాపురెడ్డి, లక్ష్మణ్, ప్రభు, రజనీకాంత్ రెడ్డి, రామచంద్రం, దశరథం, సుజాత, రమాదేవి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్ అభివృద్ధిపై మంత్రి పొన్నం సమీక్ష

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ నియోజక వర్గం అభివృద్ధిపై తీసుకోవాల్సిన చర్యలపై మంగళవారం ఐఓసీ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ విభాగాల జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులతో గ్రామాలలో క్షేత్రస్థాయిలో పనిచేయాలన్నారు. నియోజకవర్గంలోని ఏడు మండలాలలో ప్రజల అవసరాల రీత్యా అధికారులు వ్యవహరించాల్సిన అంశాలపై చర్చ జరిపారు. జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి, ఆర్‌డిఓ రామ్మూర్తి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జీవన ఎరువులతో అధిక దిగుబడులు



నవతెలంగాణ-నార్సింగి

మండల పరిధి గ్రామమైన నర్సంపల్లిలో నార్సింగి క్లస్టర్ వ్యవసాయ విస్తీర్ణ అధికారిని విజృంభణ క్షేత్ర స్థాయి పరిశీలన చేసి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా విజృంభణ మాట్లాడుతూ పంట దిగుబడి పెంపొందించడం ద్వారా ఆహార ఉత్పత్తి మెరుగు పరుచుకోవడానికి మంచి అవకాశం ఉందన్నారు. పంట నిర్వహణలో అనుకూల విధానం మంచిదని, ఫాస్ఫరస్ తో కరిగే బ్యాక్టీరియా కూడా మొక్కల పెరుగుదలకు సహాయపడుతుందని, క్రిష్ ఫాస్‌తో పాటు మాంగనీస్, మెగ్నీషియం, ఇనుము, మొలిబెడినం, బోరన్, జింక్, కాపర్ వంటి లవణాలు నేల నుంచి సూక్ష్మ పోషకాలు లభ్యతను పెంచుతుందని అన్నారు. పీఎస్బీ కృషి ఫాస్ నారు కి నారు శుద్ధి చేయడం వలన అధిక లాభం పొందచ్చుని, ఎన్పీకేజెడ్ఎన్ క్రిష్ మిశ్రమ్ జీవన ఎరువు కేవీక్ తునికి, నార్సింగి రైతు వేదిక లో అందుబాటులో ఉన్నాయిని, రైతులు వీటిని వాడి భూమి సారవంతం తో పంట కు కావలిసిన జీవన ఎరువులు పొందవచ్చని అన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి



జిల్లా పంచాయతీ అధికారి దేవికి దేవి

నవతెలంగాణ-నంగునూరు

పరిసరాల పరిశుభ్రత పాటించాలని జిల్లా పంచాయతీ, నంగునూరు మండల ప్రత్యేక అధికారి దేవికి దేవి పేర్కొన్నారు. మంగళవారం నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం రెండో రోజు కొనసాగింది. గ్రామ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో షాపులను తనిఖీ చేశారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని నిర్వాహకులకు సూచించారు. నంగునూరు మండలంలోని రాంపూర్, పాలమాకుల, ముండ్రాయి గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో దేవికి దేవి పాల్గొని మాట్లాడారు. త్రాగునీటి సరఫరా, మధ్యాహ్న భోజనం పథకం, వాటర్ ట్యాంక్‌లు పరిశీలించారు. ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలని అధికారులను ఆదేశించారు. ఎంపీడీఓ లక్ష్మప్ప, తహసీల్దార్ జి.సరిత, సూపరింటెండెంట్ ప్రభాకర్ రావు,ఎంపీఓ సత్యనారాయణ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లింగం, ఐకేపీ ఇంచార్జి ఏపీఎం లింగం, వైద్య,ఈజీఎస్, ఐకేపీ, ఐసీడీఎస్ సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ కమిషనర్ ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-చిన్న శంకరంపేట.

చిన్న శంకరంపేట మండలంలో స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ రవీందర్ ఆకస్మిక తనిఖీ చేశారు. జెడ్పి సీఈవో, మండల ప్రత్యేక అధికారి. ఎంపీడీవో దామోదర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

ఎస్సీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



నవతెలంగాణ-తూప్రాన్

కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలు చేవెళ్ల సభ లో ఎస్సీలకు తగు ప్రాధాన్యత ఇస్తామని చెప్పి, అభయహస్తం కింద 12 లక్షలు గృహ నిర్మాణానికి ఐదు లక్షలు, ఎస్సీ ఉప కులాలకు కార్పొరేషన్ నిధులు 1000 కోట్లు కేటాయిస్తామని చెప్పిన హామీని తుంగలో తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం,ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తహసీల్దార్ విజయలక్ష్మి కి బిజెపి ఎస్సీ మోర్చ నాయకులు ఆధ్వర్యంలో మెమోరండం అందజేశారు.బిజెపి పార్టీ ఎస్సీ సెల్ భాద్యులు షేరి సిద్దిరాములు,మెదక్ జిల్లా అధ్యక్షులు సంఖ్య యాదగిరి, ఉపాధ్యక్షులు పోచందర్, నరసింహారెడ్డి, నర్సింగరావు మల్లికార్జున్ యాదవ్,మధు, కార్యక్రమంలో పాల్గొన్నారు.

దళితులకు 12 లక్షల ఆర్థిక సాయం చేయాలి

బిజెపి ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతి



నవ తెలంగాణ - నర్సాపూర్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అంబేద్కర్ అభయా హస్తం పథకం కింద ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షల ఆర్థిక సాయం అందించాలని కోరుతూ మంగళవారం నర్సాపూర్ పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కమలాద్రి కి బిజెపి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి దళిత మోర్చా పట్టణ అధ్యక్షులు బబ్బురి కృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో దళితులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత నెరవేర్చడం లేదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి దళిత కుటుంబానికి శాశ్వత ఇల్లు నిర్మాణం కోసం ఐదు లక్షల ఆర్థిక సాయం అందజేయాలన్నారు. ఎస్సీ హాస్టల్ పూన నిర్మాణం కోసం అవసరమైన నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు. ఎస్సీ ఉపకులాల కార్పొరేషన్ కు సంవత్సరానికి 750 కోట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి దళిత మోర్చా నాయకులు మల్లేష్, మహేష్, సురేష్, సాయిలు, జలంధర్, హరికృష్ణ, వెంకటేష్‌పాల్గొన్నారు.

ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-చేగుంట

తెలంగాణ ఏర్పాటులో అలు పెరుగని పోరాటం చేసిన మహనీయుడు, సిద్ధాంతకర్త కీ.శే ఆచార్య జయశంకర్ సార్ అని మండల ఎంపీడీవో చెన్నారెడ్డి అన్నారు. చేగుంట మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే మండల కేంద్రంలోని అన్ని పాఠశాలలలో ఉపాధ్యాయులు, అలాగే వివిధ రాజకీయ పార్టీల నాయకులు జయశంకర్ జయంతి వేడుకలను జరిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది, ఉపాధ్యాయులు, పలువురు రాజకీయ నాయకులు, పాల్గొన్నారు.

దివంగత రామలింగారెడ్డి 4వ వర్ధంతి



నవతెలంగాణ-చేగుంట

చేగుంట పట్టణ కేంద్రం మెదక్ రోడ్ గాంధీ చౌరస్తా వద్ద కీర్తిశేషులు మాజీ ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి నాలుగవ వర్ధంతిని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎర్ర యాదగిరి, నాయకులు సోమ సత్యనారాయణ, పలువురు నాయకులు సోలిపేట రామలింగారెడ్డి చిత్రపటానికి మంగళవారం పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక జర్నలిస్టుగా, రాజకీయ నేతగా, నిరంతరం పేద ప్రజల శ్రేయస్సు కోరే వ్యక్తిగా, చివరి వరకు ప్రజల పక్షాన పోరాడిన వ్యక్తిగా, అందరి మన్ననలు పొందుతూ మనలో నుండి దూరమైన రామలింగారెడ్డి ఆశయ సాధనను కొనసాగిద్దామని, ఆయన నిరంతరం ప్రజల మధ్యలోనే ఉన్నాడన్నారు.

దివంగత రామలింగారెడ్డికి నివాళులు



నవతెలంగాణ - నార్సింగి

మండల కేంద్రంలో దివంగత ఉద్యమ నేత, దుబ్బాక మాజీ ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి వర్ధంతి కార్యక్రమం బీఆర్ఎస్ నాయకులు నిర్వహించారు. రామలింగారెడ్డి నాలుగో వర్ధంతి సందర్భంగా మంగళవారం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు ఆధ్వర్యంలో రామలింగారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసిన నాయకుడు రామలింగారెడ్డి అని, తెలంగాణ పోరాటంలో ఎక్కువ కేసులు నమోదైన నాయకుడు లింగన్న అని, ఒక పాత్రికేయుడిగా ఓ ఎమ్మెల్యేగా ఎన్నో సేవలు చేశారని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అనంతరం నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశారని, ఆయన మృతి పార్టీ, నియోజకవర్గానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రామలింగారెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు జోగు జీవన్ కుమార్, తాటికొండ సిద్దు, పార్టీ ప్రధాన కార్యదర్శి భూపతి రాజు, పెద్ద తాండా గ్రామ అధ్యక్షుడు బాషా నాయక్, బీఆర్ఎస్ నాయకులు ముజీబ్ పాషా, సుదీప్ గౌడ్, శ్రీనివాస్, అబ్దుల్ రెహమాన్, మురళి, విశ్వనాథం పాల్గొన్నారు

3వ వార్డులో అండర్ డ్రైనేజీ పైన పైకప్పు వేయాలి



నవతెలంగాణ-తూప్రాన్ : తూప్రాన్ మున్సిపాలిటీలోని 3వ వార్డులో సాయిబాబా గుడికి వెళ్లే మార్గంలో నూతనంగా అండర్ డ్రైనేజీ నిర్మించి, ఒక దగ్గర పైకప్పు వేయడం వదిలివేయడంతో అటువైపు వెళ్లే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మున్సిపాలిటీ అధికారులు వెంటనే స్పందించి ఈ సమస్యకు పరిష్కారం చూపాలని 3 వ వార్డు సీనియర్ నాయకులు సర్గల నర్సింగ రావు,ప్రజలు కోరుతున్నారు.

స్వచ్ఛదనం పచ్చదనంలో భాగంగా దోమల నివారణ చర్యలు

నవతెలంగాణ - నార్సింగి

రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం రెండో రోజు మంగళవారం నార్సింగి గ్రామ పంచాయితీ కార్యదర్శి నాగభూషణం ఆధ్వర్యంలో దోమల నివారణ కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధి పెద్ద తాండాలో గ్రామ ప్రత్యేక అధికారి నార్సింగి తహసీల్దార్ షేక్ కరీం, పెద్ద తాండా పంచాయితీ కార్యదర్శి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల కేంద్రంలో జిల్లా డిప్యూటి వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ జ్ఞానేశ్వర్, మండల వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవికుమార్ లు ప్రత్యేకంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో డెంగీ, మలేరియా, సీజనల్ తదితర వ్యాధులు ప్రబలకుండా, దోమల నివారణ చర్యలు చేపట్టారు. నివారణ చర్యలలో భాగంగా మురుగు కాలువలు, నీరు నిలువ ఉన్న దిగువ ప్రాంతాలలో, తడిగా ఉన్న చోట్ల ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ పౌడర్ వేశారు. వర్షాల వల్ల పెరిగిన గడ్డి, పిచ్చి మొక్కలను తొలగించి దోమలు ప్రబలకుండా మెలాటిన్ ను పిచికారి చేశారు. ఈ సందర్భంగా వైద్య అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు ఇండ్లలో, ఇంటి పరిసరాలలో పరిశుభ్రత ను పాటించాలని అన్నారు. గుంతలలో, పాత టైర్లు వంటి వాటిలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పిచ్చి మొక్కలు, గడ్డిని తొలగించాలని అన్నారు. గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో దోమల నివారణ చర్యల లో భాగంగా మురుగు కాలువలు, నీటి గుంతలలో ఆయిల్ బాల్స్, అవసరమైన చోట మలాటిన్ పిచికారి చేస్తున్నారని, ఫాగ్గింగ్ కూడా చేస్తారని అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం లో ప్రజలు కూడా స్వచ్ఛందంగా భాగం కావాలని, సిబ్బందికి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నాగభూషణం, వైద్య అధికారులు డాక్టర్ జ్ఞానేశ్వర్, డాక్టర్ రవికుమార్ తో పాటు సీహెచ్ఓ లక్ష్మి, ఆరోగ్య నిపుణురాలు శోభ, పీహెచ్ఎన్ రేణుక, ఆరోగ్య సహాయకుడు కృష్ణా గౌడ్, ఏఎన్ఎం రేణుక, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.



పేదల పాలిట వరం సీఎం రిలీఫ్ ఫండ్



నవ తెలంగాణ - చేగుంట

చేగుంట పట్టణానికి చెందిన వడ్ల రమేష్ కు సి.యం రిలీఫ్ ఫండ్ రూ ,60,000, తిరుపతి సుకన్యకురూ ,39,000, బిజెపి నాయకులు మంగళవారం అందజేశారు. చేగుంట మండలానికి మొత్తం 21 చెక్ లు రాగ పొలంపల్లి కి చెందిన 2 చెక్కులు,పెద్దశివునూర్కు 3,చిన్నాశివునూర్ 1,ఇబ్రహీంపూర్ 2,గొల్లపల్లి 1,కన్యగరం 1,అనతసాగర్ 2,రెడ్డిపల్లి 4, వడియరం 1,బోనాల 1,కొండపూర్ 1 చొప్పున చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు భూపాల్,రాష్ట్ర బిజెపి ఓబీసీ కార్యవర్గ సభ్యుడు కర్ణం గణేష్ రవికుమార్,సీనియర్ నాయకులు భోగ రాజు,సాయిబాబా,రవి, వేణుగౌడ్,రాములు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - తూప్రాన్

పేదలకు అండగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్,మాజీ మంత్రి తన్నీరు హరీష్ అందించిన సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు బేడ బుడగ జంగాల మెదక్ జిల్లా అధ్యక్షుడు, 2వ వార్డు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతల దశరథ పేదలపాలిట వరంగా నిలుస్తుందన్నారు.తూప్రాన్ డివిజన్ పరిధిలోని చెక్కులు 1.చేగుంటకు చెందిన పాస్టర్ బాబుకు రూ: 42,000, 2. తూప్రాన్ మండలం గుండ్రెడ్డిపల్లికి చెందిన ఎం స్వరూపకు రూ: 15000, 3. తూప్రాన్ మండలం గుండ్రెడ్డిపల్లి గ్రామానికి చెందిన సిహెచ్ బుచ్చయ్య రూ 24,500, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం రోజున అందజేశారు.ఈ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల మంజూరుకు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు,తెలంగాణ రాష్ట్ర బెడ బుడగ జంగాల జేఏసీ వైస్ చైర్మన్,వరంగల్ 6వ వార్డ్ కార్పొరేటర్ చింతల యాదగిరి చొరవతో మంజూరైనట్లు చింతల దశరథ తెలిపారు.



నవతెలంగాణ - మనోహరాబాద్

: మెరుగైన వైద్యం కోసం కార్పోరేట్ ఆసుపత్రులలో చికిత్సలు చేయించుకున ఆర్థికంగా ఇబ్బందులు పడే ప్రతి నిరుపేదకు సీఎంఆర్ఎఫ్ ఒక వరంలాంటిదని బీఆర్ఎస్ నాయకులు మంచ శ్రీరాం పేర్కొన్నారు. మనోహరాబాద్ మండలంలోని పర్కిబండ గ్రామానికి చెందిన యవపురం వరమ్మకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య చికిత్సలు చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడే ప్రతి ఒక్కరు రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇబ్బందుల్లో ఉన్న వారికి తన వంతు పూర్తి సహకారాన్ని అందజేయనున్నట్లు బీఆర్ఎస్ నాయకులు మంచ శ్రీరాం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్‌సింగ్, యేషం భగవాన్, రవి, అశోక్, కృష్ణ, భిక్షపతి, బాలక్రిష్ణ, సాయిరాం, సందాని, శ్రీకాంత్, నవీన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను ఆకస్మిత తనిఖీ చేసిన న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి



నవతెలంగాణ-సంగారెడ్డి

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర ఆదేశాల ప్రకారం మంగళవారం సంగారెడ్డిలోని మహాత్మా జ్యోతిబాపూలే వెనకబడిన తరగతులు బాలుర స్కూల్‌ను జాతీయ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జడ్జ్ బి. రమేష్ ఆకస్మిత తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ మధ్యాహ్న భోజనం, పిల్లల వసతి గృహం, వంటగది, బాతరూమ్స్, టాయిలెట్స్ ఏవిధంగా ఉన్నాయని పరిశీలించారు. పరిసరాలు శుభ్రంగా ఉంచాలని సూచించారు. పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని, మెనూ ప్రకారం భోజన సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.విద్యార్థులకు, ఉపాధ్యాయులు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

చేవెళ్ల ఎస్సీ డిక్లేషన్ అనుకూలంగానిధులు విడుదల చేయాలి

తహశీల్దార్‌కు వినతి



నవతెలంగాణ - పాపన్నపేట

భారతీయ జనతా పార్టీ పాపన్నపేట మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా దళిత మోర్చా నాయకులు మాజీ సర్పంచ్ ఇమాన్యుల్, మాజీ సర్పంచ్ సంజీవులు, దళిత మూర్తి నాయకులు దత్తు ఆధ్వర్యంలో తాసిల్దార్ మెమొరడం సమర్పించడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ కు అనుగుణంగా మొన్నటి అసెంబ్లీ సమావేశాలలో ఎలాంటి నిధులు కేటాయించినందుకు నిరసనగా మెమోరండం సమర్పించడం జరిగింది. ఎస్సి డిక్లరేషన్ లో అంబేద్కర్ అభయాసం కింద ప్రతి కుటుంబానికి 12 లక్షల ఆర్థిక సహాయం, ఎస్సీ ఉప కులాలు మాల మాదిగ కార్పొరేషన్ లకు సంవత్సరానికి 750 కోట్లు, అలాగే ప్రతి ఎస్సీ కుటుంబానికి శాశ్వత ఇల్లు నిర్మాణానికి ఐదు లక్షల ఆర్థిక సహాయం, ఎస్సీ హాస్టలను పునర్నిర్మాణం చేయడం, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా యువతకు స్వయం ఉపాధి కల్పించి సంవత్సరానికి 1000 కోట్ల నిధి కేటాయించడం డిమాండ్లను అన్నిటిని వెంటనే నెరవేర్చాలని లేనిచో ఎస్సీ మోర్చా రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త నిరసనలకు పనుకుంటామని దళిత మోర్చా ఆధ్వర్యంలో మెమొరం సమర్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల బిజెపి పార్టీ నాయకులు బి.కొండ రాములు సాయిబాబా పాల్గొన్నారు.

చుక్క నీటిని కూడా వృధా చేయవద్దు

-మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు



నవతెలంగాణ-సిద్దిపేట

చుక్క నీటిని కూడా ప్రజలు వృధా చేయవద్దని మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా 2వ రోజు త్రాగునీరు, వర్షపు నీరు సంరక్షణలో భాగంగా 19వ, 18వ, 2వ వార్డులలో చైర్ పర్సన్ కడవేర్గు మంజుల రాజనర్సు, వైస్ చైర్మెన్ జంగిటి కనకరాజు, ఇంచార్జి కమిషనర్ ప్రేరణ కౌన్సిల్ సభ్యులతో వార్డులో పర్యటిస్తూ త్రాగునీరు, వర్షపు నీరు సంరక్షణ పైన అవగాహన కల్పించారు. అందులో భాగంగా బాలాజీ వాటర్ ట్యాంక్‌ను బ్లీచింగ్ వేసి శుభ్రం చేశారు. వాటర్ ట్యాంక్ చుట్టూ ఉన్న చీదు, పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రం చేసి పరిసరాలలో బ్లీచింగ్ వేశారు. అనంతరం ట్యాంక్ వద్ద మొక్కలను నాటి నీరు పోశారు. మొక్కలను ప్రతి ఒక్కరూ సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మెన్ కడవేరుగు రాజనర్సు, కౌన్సిల్ సభ్యులు గ్యాదరి రవీందర్, నాయిని చంద్రం, సాయన్నగారి సుందర్, ప్రజాప్రతినిధులు అడ్డగట్ల శేఖర్, అంజి, బందారం రాజు, కో ఆప్షన్ సభ్యులు సత్తయ్య మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

రక్షిత నీటి ట్యాంకులు శుభ్రం చేసిన మున్సిపల్ అధికారులు

నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమములో భాగంగా మంగళవారం రెండవ రోజు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు, 16వార్డు, 1వ వార్డులలో మంచి నీటి ట్యాంకులను శుభ్రం చేసినట్లు మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి, కమిషనర్ గోల్కొండ నరసయ్య అన్నారు. అనంతరం చెరువులను పరిసర ప్రాంతాలను శుభ్రం చేయించడమైనది, అదేవిధంగా బస్తీ ప్రజలకు వాటర్ హార్వెస్టింగ్ సిస్టం ద్వారా నీటి నిల్వ పద్ధతులపై అవగాహన కల్పించామన్నారు. ఇట్టి కార్యక్రమంలో కౌన్సిలర్ తల కుక్కల భాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్, బొగ్గుల చందు, నాయకులు, వార్డ్ సభ్యులు, ఈ శ్రీధర్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్, మెప్మా సిబ్బంది, ఆశవర్కర్లు, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు .

కలిషిత నీటితోనే అనారోగ్యం

నవతెలంగాణ-జగదేవ్‌పూర్

ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించాలని, కలిషిత నీటితోనే అనారోగ్యం కల్గుతుందని జగదేవ్ పూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.యాదగిరి అన్నారు. మంగళవారం జగదేవపూర్ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో నిర్వహిస్తున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం జంగం రెడ్డిపల్లి గ్రామంలో ఎంపీడీవో యాదగిరి పర్యటించి. గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. తదనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న క్లోరినైజేషన్ విధానాన్ని పరిశీలించారు. అదేవిధంగా ఎల్లాయగూడ గ్రామంలో గల పాఠశాల లో కొనసాగుతున్న మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. గ్రామంలోని ప్రజలకు నీటి పరీక్ష విధానం గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పల్లెలు ప్రగతి సాధిస్తాయని తెలిపారు. స్వచ్ఛ దనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు గ్రామాల్లో నీటి శుద్ధీకరణ విధానంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించే విధంగా చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు నాగరాజు, రవి, గ్రామస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛదనం పాటించండి ఆరోగ్యంగా జీవించండి

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామంలో గ్రామ కార్యదర్శి నిర్మల ఆధ్వర్యంలో స్వచ్ఛదనం-పచ్చదనం అనే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఎల్పీఓ వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ కాబట్టి ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛదను-పచ్చదనం కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములై గ్రామ స్వచ్ఛత కోసం పాటుపడాలని తెలిపారు. పరిసరాలు బాగుంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని లేదంటే డెంగ్యూ మలేరియా వంటి రోగాల బారిన పడే అవకాశం ఉంటుందని అన్నారు. అలాగే ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఎం సారమ్మ, అంగన్వాడీ టీచర్లు లక్ష్మి రాజేశ్వరి, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటస్వామి, రేషన్ డీలర్ రాజు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, సీఏ జ్యోతి, గ్రామస్తులు, పాల్గొన్నారు.

పచ్చదనం పరిశుభ్రత లక్ష్యం

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం చౌటపల్లి, పెద్దతండా, మల్లంపల్లి, మోత్కులపల్లి గ్రామాల్లో స్వచ్ఛదనం పచ్చదనం అనే కార్యక్రమాన్ని మంగళవారం గ్రామ శాఖ అధ్యక్షులు పులికాశి రమేష్ ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య హాజరై మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ లో తప్పనిసరిగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. దీనివల్ల దోమల బెడద తగ్గి ఆరోగ్యంగా జీవిస్తారని తెలియజేశారు. అలాగే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వేముల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మార్క తిరుపతి, తాజా మాజీ ఎంపీటీసీ గంగాధర సుగుణ రాజయ్య, పెద్దతండ అధ్యక్షులు జుంకీలాల్, పత్తిపాక త్రిమూర్తి, లింగంపల్లి సారయ్య సాయి వెంకట్రావు, మంద సంపత్, గణేష్, చందకుంట కిషన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన జీవితం

నవతెలంగాణ-దుబ్బాక

వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రపరచుకోవాలని తద్వారా ఆరోగ్యకరమైన జీవితాన్ని సొంతం చేసుకోవచ్చుని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి అన్నారు. 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమంలో భాగంగా రెండో రోజైన మంగళవారం దుబ్బాక పురపాలిక పరిధిలోని దుంపలపల్లి 4వ వార్డ్‌లో కౌన్సిలర్ ఇల్లందుల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ కళ్యాణం రమేష్ కుమార్‌తో కలిసి భగీరథ మినీ వాటర్ ట్యాంకులను బ్లీచింగ్‌తో శుభ్రం చేయించారు. ట్యాంకు చుట్టుపక్కల పరిసరాల్లో పెరిగిన పిచ్చి మొక్కలు, గడ్డిని తొలగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు ఆఫీసర్, సిబ్బంది, మెప్మా ఆర్పీ, అంగన్వాడీ టీచర్లు, ఆశాలు, పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఎలాంటి రోగాల బారిన పడకుండా ఉంటారని, ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను అలవాటు చేసుకోవాలని జిల్లా పౌరశాఖ అధికారి, దుబ్బాక మండల ప్రత్యేక అధికారి తనుజ అన్నారు. మంగళవారం దుబ్బాక మండల పరిధిలోని పద్మనాభునిపల్లి , పోతారెడ్డి పేట, చిట్టాపూర్, తాళ్లపల్లి, రామేశ్వరంపల్లి, చిన్న నిజాంపేట గ్రామాలను జిల్లా పౌరశాఖ అధికారి, దుబ్బాక మండల ప్రత్యేక అధికారి తనుజ సందర్శించారు. అనంతరం గ్రామాలలో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు జరుగుతున్న పారిశుధ్యం పనులను పరిశీలించి, గ్రామాల్లో డ్రై డే నిర్వహించారు. గ్రామాలలో ఓహెచ్ఆర్ ట్యాంక్‌లను శుభ్రం చేయించారు. నీటి తొట్టెలలో, కుండీలలో నీరు నిల్వ ఉండకుండా చుసుకోవాలన్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత తప్పక పాటించాలన్నారు. వర్షం నీరు ఎక్కడ కూడా నిల్వ ఉండకుండా చూసుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్ శర్మ, ఎంపిఓ నరేందర్ రెడ్డి, ఆయా పంచాయతీల గ్రామ కార్యదర్శిలు, తదితరులున్నారు.

ఎల్లమ్మతల్లి ఆశీస్సులు అందరికీ ఉండాలి

నవతెలంగాణ-కొల్చారం

రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు అందరికీ ఉండాలని, పంటలు సుభిక్షంగా పండాలని కొల్చారం గ్రామ పాల్వంచ మంగమ్మ, సత్యనారాయణ గౌడ్ దంపతులు అన్నారు. మంగళవారం మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పాల్వంచ మంగమ్మ సత్యనారాయణ గౌడ్ దంపతులు అభిషేకం, అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా ఆలయ పురోహితులు కోలాచాల కృష్ణ శర్మ మంత్రోచ్చారణల మధ్య ఘనంగా జరిపారు. ఇందులో భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్, లక్ష్మి నారాయణ గౌడ్, శేఖర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, పాప గౌడ్, యాదగౌడ్, దుర్గపతి గౌడ్, సుధాకర్ గౌడ్, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఢిల్లీలో మెదక్ ఎంపీ రఘునందన్‌ను కలిసిన జానకిరామ్ గౌడ్

నవతెలంగాణ - తూప్రాన్

ఎంపీ ఎన్నికలలో మెజార్టీ ఓట్లు సాధించినందుకు తూప్రాన్ పట్టణంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని తూప్రాన్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు జానకిరామ్ గౌడ్‌కు మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట ఇచ్చారు. ఈ సందర్భంగా తూప్రాన్ కు డిగ్రీ కళాశాల ఏర్పాటుతో పాటు పలు అభివృద్ధి పనులపై జానకిరామ్ గౌడ్ ఎంపీ రఘునందన్ రావు తో చర్చించారు.తూప్రాన్ మండల అభివృద్ధిపై మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావును ఢిల్లీలో పార్లమెంటు సమావేశాల్లో కలిసిన బిజెపి తూప్రాన్ మున్సిపల్ అధ్యక్షులు జానకిరామ్ గౌడ్ తూప్రాన్ పట్టణంలో డిగ్రీ కళాశాల తప్పనిసరి ఏర్పాటు చేయాలని, పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలపై ఎంపీతో భాజపా నాయకులు చర్చించారు. మెదక్ ఎంపీ పరిధిలోని ముఖ్య నాయకులు 3 రోజులపాటు రఘునందన్‌తో పాటు ఉండి కేంద్ర ప్రభుత్వంతో నిధులు మంజూరు అయ్యేలా కృషి చేయాలని కోరడంతో రఘునందన్ రావు సానుకూలంగా స్పందించి, ప్రత్యేకంగా తూప్రాన్ లో మెజారిటీ ఇచ్చినందున తూప్రాన్ పైన దృష్టి సారిస్తానని జానకి రాముకు హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ సుదీర్ఘ పోరాటంలో విజయం

నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

ఎస్సీల ఏబి సి డి వర్గీకరణ సుదీర్ఘ పోరాటంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే సుప్రీంకోర్టు తీర్పు అని ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకుడు బాలరాజ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రవి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పుకు మాదిగ జాతి, ఉప కులాలకు సమానంగా ఎస్సీల ఏ బి సి డి వర్గీకరణ ఫలాలు అందడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మొండి పద్మారావు, హవేలీ ఘనాపూర్ మండల అధ్యక్షులు సంజీవ్ మాదిగ, ఔరంగాబాద్ గ్రామ కమిటీ అధ్యక్షులు స్వామి మాదిగ రాజయ్య మాదిగ, దేవయ్య మాదిగ, మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

గద్దర్ ప్రథమ వర్ధంతి

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలో మంగళవారం దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గద్దర్ ప్రథమ వర్ధంతిని, తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని నిర్వహించారు ఈ సందర్భంగా డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాష్ సంజీవ్ మాట్లాడుతూ గద్దర్ ఆశయాలని కొనసాగించాలన్నారు. గద్దర్ తన ఆటపాటలతో ప్రజలను చైతన్యపరిచిన వ్యక్తి అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పునాది ప్రొఫెసర్ జయశంకర్ అని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను కొనసాగించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ కొమ్మాట బాబు,మాల మహానాడు మండల అధ్యక్షుడు బండారి చంద్రయ్య మేకల రమేష్, తదితరులు పాల్గొన్నారు

ఆత్మీయ, వీడ్కోలు స్వాగత సమావేశం

నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కె వెంకటాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు టి.మమత, బి.స్రవంతిలు బదిలీపై వేరే పాఠశాలకు వెళ్లారు. పాఠశాలకు నూతనంగా విచ్చేసిన ఉపాధ్యాయులు ఆర్ స్వప్న , ఇ.శ్రీకాంత్ రెడ్డి , త్యాగయ్యలకు , నూతనంగా ఏర్పడ్డ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్యామలని సన్మానించారు. ఈ సమావేశంలో గ్రామ నాయకులు దయాకర్ , సిద్దిరాములు కైలాష్, పెంటయ్య , ఉపాధ్యాయులు పరమేశ్వర్, ప్రణవి, అంగన్వాడి టీచర్లు, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

గద్దర్‌కు ఘన నివాళులు

-కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ హరికృష్ణ

నవతెలంగాణ-సిద్దిపేట

ప్రజా యుద్ధనౌక గద్దర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ హరికృష్ణ నివాళులర్పించారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు గద్దర్ చిత్రపటానికి పువ్వులు వేసే నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపికృష్ణ, రాజ్ బహుదూర్, అత్తు, సాంబమూర్తి, వాహబ్, అజ్మత్, అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్‌లో ఆడ్మిషన్స్ ప్రారంభం

- ఓపెన్ స్కూల్ సమన్వయ కర్త వెంకట రాములు



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని దామరకుంట ఓపెన్ స్కూల్ లో ఎలాంటి విద్యార్హత లేకుండా 10వ తరగతి, ఇంటర్ చదవడానికి అడ్మీషన్లు ప్రారంభ మయ్యాయని దామరకుంట ఓపెన్ స్కూల్ సమన్వయ కర్త వెంకట రాములు అన్నారు. మధ్యలో చదువు మానేసిన గృహిణులు, యువకులకు ఓపెన్ స్కూల్ ద్వారా ఉన్నత చదువులు చదువుకునే అవకాశం ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 విద్యా ఏడాదికి గాను ప్రవేశాలు ఆగస్టు 8వ తేదీ నుంచి సెప్టెంబర్ 10వ తేది వరకు గడువు ఉందన్నారు. ఫీజు ఇతర వివరాల కోసం సెంటర్‌లో అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ చిన్న బ్రాహ్మయ్య, సెల్ నెంబర్ (9490022739, 6303324561) సంప్రదించగలరు. ఇట్టి అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.


సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



నవతెలంగాణ-మర్కుక్

మంగళవారంమండలంలోని నర్సన్నపేట గ్రామానికి చెందిన రెడ్డవెన రాజమణి, యెంబరి మహేష్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నరసన్నపేట కాంగ్రెస్ పార్టీ గ్రామా ధ్యక్షులు వూడేం తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నారంరెడ్డిలు అందజేశారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చే విధంగా పరిపాలన కొనసాగిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంలాంటిదన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ భేరి మోగించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి, శ్రీనివాస్, వెంకటేష్, నర్సిరెడ్డి, రాజయ్య, శ్రీశైలం, శ్రీకాంత్, తదితరులున్నారు

భవాని క్లాసికల్ డాన్స్ అకాడమీ నృత్య ప్రదర్శనలు



నవతెలంగాణ-సిద్దిపేట

రాగరమ్య సాంస్కృతిక, సామాజిక సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో సోమవారం రాత్రి నిర్వహించిన ముత్యాల జల్లు కురిసే నృత్య సమ్మేళనంలో సిద్దిపేటకు చెందిన ప్రముఖ నృత్య కారిణి డాక్టర్ భవాణి ఆధ్వర్యంలో నృత్యకారులు తమ నృత్య ప్రదర్శనను ప్రదర్శించారు. సిద్దిపేట నుంచి మొత్తం 55 మంది 10 విభాగాల్లో ప్రదర్శన ఇచ్చారు. చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి. నృత్యం ద్వారా మానసిక వికాసం, శారీరక దృఢత్వం పెరుగుతుందని నిర్వాహకులు రాధా రమ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర భాష సంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, హాస్యబ్రహ్మ డాక్టర్ శంకర్ నారాయణ, దైవజ్ఞ శర్మ, డాక్టర్ భవాణిని సన్మానించి, నృత్యకారులకు బహుమతులు అందించారు.

బాధిత కుటుంబానికి బియ్యం అందజేత


- యూత్ కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-మిరుదొడ్డి

మిరుదొడ్డి మండలం మల్లుపల్లి గ్రామనికి చెందిన యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మహమ్మద్ జహంగీర్ పితృ యోగం ఆయన సంఘటన తెలుసుకునే కాంగ్రెస్ నాయకులు భాదిత కుటుంబాన్ని పరామర్శించారు. మహమ్మద్ జాంగిర్ తండ్రి కరీం మరణించడం బాధాకరమని అన్నారు. దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ అభ్యర్థి సిందం శశి కుమార్, దుబ్బాక నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అభ్యర్థి కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ పరామర్శించి 50 కేజీల బియ్యన్ని అందజేశారు. వారితోపాటు దుబ్బాక మండల కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ అభ్యర్థి తేజ, రాయపోల్ మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అభ్యర్థి నరేష్, మహేందర్, మిరుదొడ్డి మండల అధ్యక్షుడు మద్దెల రాజేశం, హర్షద్, మహేందర్ రెడ్డి, స్వామి, తదితరులు పాల్గొన్నారు.


మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కొమ్మూరి



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోల సాయిలు గౌడ్, తండ్రి ఇటీవల మృతి చెందడంతో మృతుని కుటుంబాన్ని జనగామ డీసీసీ అధ్యక్షుడు నియోజ కవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, మంగళవారం పరామర్శించారు. ఆయన వెంట చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కామిడీ జీవన్ రెడ్డి, జిల్లా నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి, మద్దూరు మండల ఉపాధ్యక్షుడు ముస్త్యాల మనోహర్, మండల ప్రధాన కార్యదర్శి ఊట్ల శ్రీధర్ రెడ్డి, బెక్కల్ దేవస్థానం చైర్మెన్ మల్లేశం, తోర్నాల మాజీ సర్పంచ్ పంగా పరుశరాములు, తదితరులు ఉన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గో సేవ



నవతెలంగాణ-సిద్దిపేట

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పోశెట్టి శ్రీకాంత్ స్రవంతి పెళ్లి రోజు సందర్భంగా వైశ్య భవన్ గోశాలలో గో సేవ నిర్వహించినట్లు క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ గంప కృష్ణ మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజయన్ చైర్మెన్ చింత రాజేంద్రప్రసాద్, క్లబ్ అధ్యక్షులు చకిలం రవి, చందు, శ్రీనివాస్, చింత సరోజ, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.


నీరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-సిద్దిపేట

ఇటీవల 37వ వార్డ్‌లో మున్సిపల్ ఔట్సోర్సింగ్ ఉద్యోగి రాజు మాతృమూర్తి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా కౌన్సిలర్ సాకి బాల్ లక్ష్మీ ,ఆనంద్‌లు ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.5వేలు, 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు బత్తుల పర్శి, శివ, భాను తదితరులు పాల్గొన్నారు.

కుమారుడి పుట్టినరోజు మూడు మొక్కలను నాటిన మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు




నవతెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేట మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు తనయుడు కడవేరుగు సాయికుమార్ జన్మదినం సందర్భంగా మూడు మొక్కలను నాటి, నర్సాపూర్ చౌరస్తాలో గల (లయన్స్ క్లబ్) అభయ జ్యోతి మానసిక వికలాంగుల పాఠశాలలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దాసరిపల్లి జోజి, ఉపాధ్యాయుల బృందం, స్నేహితులు నాగరాజు, శివప్రసాద్, సాయికిరణ్, రాజశేఖర్, వంశీ, ఋషి, శ్రీకాంత్, బాలు, వినిత్, విశాల్, సంతోష్, అనుష్ పాల్గొన్నారు.

ఈనాటి మొక్కలే రేపటి భావితరాలకు భవిష్యత్తు

- పోలీస్ స్టేషన్‌లో మొక్కలు నాటిన ఏసీపీ



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ఈనాటి మొక్కలే రేపటి వృక్షాలుగా ఎదిగి భావితరాల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడతాయని హుస్నాబాద్ ఏసీపీసతీష్ కుమార్ అన్నారు. మంగళవారం స్వచ్ఛదనం-పచ్చదనంలో కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో హుస్నాబాద్ ఏసీపీ, సీఐ శ్రీనివాస్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఏసీపీ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం కావాలన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు ఎప్పుడూ స్వచ్ఛదనంగా ఉంచుకోవాలని సూచించారు. హుస్నాబాద్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో మొక్కలు నాటాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ గురించి మొక్కలు నాటడం చాలా ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కోహెడ ఎస్ఐ తిరుపతి, హుస్నాబాద్ ఏఎస్ఐలు మణెమ్మ, మల్లేశం, పోలీస్ స్టేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

43వ వార్డులో ట్యాంకుల శుద్ధికరణ






నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం రెండవ రోజు సిద్దిపేట మున్సిపల్ 43 వార్డులో ఇంటింటికి తిరిగి నీటి ట్యాంకులు, వాటర్ సంపులు క్లీన్ చేసుకోవాలని వార్డు కౌన్సిలర్ పయ్యావుల పూర్ణిమ ఎల్లం యాదవ్ ప్రజలకు సూచించారు. సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జి సురేష్, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.


ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు
















నవతెలంగాణ-మద్దూరు

తెలంగాణ సృష్టికర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను మద్దూరు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యదర్శి గద్ద వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మేక మల్లేశం, కార్యదర్శి బూర్గు శంకర్ గౌడ్, నాయకులు బూరుగు రాజు, రాచకొండ సాయిలు, ఎండి ఫసి, బోయిన మనోహర్, అల్లా నర్సయ్య, పాకాల ఇసాక్ ,అంగన్వాడీ టీచర్లు యాకమ్మ, దుర్గలత, మౌనిక, ఏఎన్ఎం జ్యోతి, ఆశా కార్యకర్తలు ఎల్లమ్మ, మంజుల, శోభ, సీఏ కవిత, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

ఉద్యమ స్ఫూర్తి ప్రదాత, తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు మంగళవారం నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామాల్లో మాజీ ప్రజాప్రతినిధులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు. నంగునూరు ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాలలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీఓ బి.లక్ష్మప్ప, తహసీల్దార్ జి.సరిత, సూపరింటెండెంట్ ప్రభాకర్ రావు, ఎంపీఓ సత్యనారాయణ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లింగం, జయసూర్య, కార్యాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ కార్యాలయంలో ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ జయంతిని మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి, కమిషనర్ గోల్కొండ నరసయ్యలు ఘనంగా నిర్వహించారు. జయశంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ ఆరు దశాబ్దాల చిరకాల వాంఛ తెలంగాణ సాధన దిశగా జీవితం అంతా తెలంగాణ రాష్ట్ర సాధనకై పరితపించిన తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ నివాళులు అర్పిస్తూ తెలంగాణ ప్రజలు ఎప్పుడు కూడా మర్చిపోరని అన్నారు. ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పాలకవర్గం తరుపున, గజ్వేల్ పట్టణ ప్రజానీకం తరపున ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ జక్కి ఉద్దీన్, కౌన్సిలర్స్ దుమ్మాల లక్ష్మి కిషన్ రెడ్డి, తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, శీర్ల శ్యామల మల్లేష్ యాదవ్, కోఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, షరీఫా ఉమర్, నాయకులు, మున్సిపల్ అధికారులు, గ్రూప్ మహిళలు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ జయంతి పురస్కరించుకొని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని జయశంకర్ చౌరస్తా (జాలిగామ బైపాస్ రోడ్) వద్ద విశ్వకర్మ మనుమయ సంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ ఘన నివాళులర్పించి చేసిన సేవలు కొనియాడారు. మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, సీనియర్ నాయకుడు కిషన్ రెడ్డి, విశ్వకర్మ మనుమయ సంఘం అధ్యక్షులు గడియారం వెంకటాచారి, ప్రధాన కార్యదర్శి విఠలాచారి, గడియారం నరసింహులు చారి, గడియారం వెంకటేశం చారి, గడియారం స్వామి చారి, విశ్వకర్మ మనుమయ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని, ఆయన చిత్రపటానికి పూలమాలలతో అలంకరించి ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఈ కార్యక్రమాన్ని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ జె.ఉమారాణి మాట్లాడుతూ ఆయన తెలంగాణ రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాలను ప్రజల మధ్యకి పుస్తకాల, ప్రసంగాల రూపంలో తీసుకువెళ్లి తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రముఖ పాత్రను పోషించి, తెలంగాణ పితామహుడుగా పేరుగాంచారు అని అన్నారు. ప్రోగ్రాం ఆఫీసర్ బి.కస్తూరిబాయి మాట్లాడుతూ చిన్ననాటి నుంచే నిజాం ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం పట్ల తన పట్టుదలను తెలియజేసిన వ్యక్తి జయశంకర్ అని వివరించారు. ఈ కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ యూనిట్ టు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి.జయరాజు, సీనియర్ అధ్యాపకులు కమలా క్రిస్టినా, డాక్టర్ శోభారాణి, డాక్టర్ మురళీధర్, డాక్టర్ సుజాత, వీరయ్య, డాక్టర్ సునీత, శ్రీలత, అధ్యాపకేతర సిబ్బంది శ్రీ రమేష్, శ్రీధర్, రాజేందర్ మొదలగువారు పాల్గొని ఉపన్యాసించినారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

నవతెలంగాణ-గజ్వేల్

ప్రొఫెషన్ జయశంకర్ జీవితం అందరూ ఆదర్శంగా తీసుకోవాలని గజ్వేల్ మండలం కొడకండ్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధునాల శ్రీనివాస్ అన్నారు. గజ్వేల్ మండలం కొడకండ్ల ప్రాథమిక పాఠశాలలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఉత్సవాలను మంగళవారం విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఆయన జీవిత చరిత్రను భవిష్యత్ తరాలకు బోధించాలని అన్నారు. తెలంగాణ త్యాగమూర్తని, ప్రొఫెసర్ జయశంకర్ 1934 ఆగస్టు 6న వరంగల్ జిల్లా, ఆత్మకూరు మండలం, అక్కన్నపేట గ్రామంలో జన్మించారు. ఆయన అధ్యాపకుని నుంచి వైస్ ఛాన్సలర్ వరకు అనేక హోదాలలో పనిచేసినట్లు గుర్తు చేశారు. జయశంకర్‌ని తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్తగా, తెలంగాణ జాతిపితగా బిరుదు పొందినట్లు అన్నారు. తెలంగాణ పోరాటానికి తన వ్యక్తిగత జీవితం అడ్డు రాకూడదని ఆజన్మాంతం బ్రహ్మచారిగా ఉన్నారని, విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రెహలా, కల్పన, విద్యార్థులు అంగన్‌వాడీ ఉపాధ్యాయులు రమ, పద్మ, ఆయమ్మలు రమ, రాజేశ్వరి పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను మంగళవారం ఆయన ఇంటిలో ఏర్పాటు చేశారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించి తెలంగాణ రాష్ట్ర జాతిపితగా పేరు ప్రతిష్టలు తెచ్చుకున్నారని గుర్తు చేశారు. జయశంకర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమం ఊపిరి పోసుకొని రాష్ట్రాన్ని సాధించేలా చేసిందని అన్నారు. ఆయన జీవిత చరిత్రను ముందు తరాలకు స్ఫూర్తి కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్, సర్దార్ ఖాన్, నక్క రాములు గౌడ్, వేలూరు ముత్యాలు, శివారెడ్డి, మోహన్, సుభాష్ చంద్రబోస్, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, సమీర్, రవీందర్ రెడ్డి, రాజు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల

జయశంకర్ సంకల్పం విద్యార్థులకు అవసరమని ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు అన్నారు. జయశంకర్ జయంతి సందర్భంగా చేర్యాల మండల పరిధిలోని అర్జునపట్ల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ సాధించాలన్న సంకల్పం దానికి తగిన శ్రమ పట్టుదల జయశంకర్ చరిత్ర చదివి ఆచరించాలని తెలిపారు. ఆత్మాభిమానం, అసమాన కఠోర పట్టుదల ఉంటే దేనినైనా సాధించవచ్చని తెలంగాణ స్వాప్నికుడు జయశంకర్ నుంచి స్ఫూర్తి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యశోద, సుదర్శన్ రెడ్డి, గంగాప్రసాద్, కులకర్ణి, ఎంఆర్ మూర్తి, సరిత, రజిత, సాదుల్లా, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

బాలుర విద్య సౌధంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కోఎడ్యుకేషన్)లో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎస్.గణపతి రావు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాన్ని తన భుజస్కంధాలపై మోసారన్నారు. తెలంగాణలో వచ్చిన 1952 ముల్కీ ఉద్యమం, 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమం, మలిదశలకు చెందిన మూడు తరాల ఉద్యమాలలో ఆయన పోషించిన పాత్ర ప్రత్యేకమైనదన్నారు. మలిదశ ఉద్యమంలో బుద్ధి జీవులను ఏకం చేసి వరంగల్ డిక్లరేషన్, భువనగిరి సభ లాంటివి విజయవంతం కావడంలో ముందు బాగాన నిలబడ్డారన్నారు. తెలంగాణ సాధన కోసం 1997 ఏడాదిలో 28 సంఘాలను ఏకం చేసి తెలంగాణ ఐక్యవేదికను స్థాపించారన్నారు. మాజీ సీఎం కేసీఆర్‌తో పాటు దేవేందర్ గౌడ్, నాగం జనార్ధన్ రెడ్డి, చిన్నారెడ్డి, ఇంద్రారెడ్డి, లాంటి వారందరినీ తెలంగాణ ఉద్యమంలో భాగస్వాములను చేయడంలో ఆయన కీలకపాత్ర పోషించారన్నారు. కేసీఆర్ దీక్ష సందర్భంలో కూడా తండ్రి వలె తనని ప్రతిక్షణం కాపాడారన్నారు. రాజకీయాలకతీతంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించే వరకు పట్టువదలని విక్రమార్కుల్లా పనిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ లెక్చరర్స్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా మంగళవారం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ధర్మాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘనంగా నిర్వహించారు. ఇంచార్జి హెచ్ఎం సాదత్ అలీ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఆచార్య జయశంకర్ తన ఆజన్మాంతం పోరాటం చేశారన్నారు. ఉపాధ్యాయ బృందం కాల్వ శ్రీకాంత్, నరేష్, పల్లె శ్రీనివాస్ గౌడ్, వెంకట కృష్ణమాచారి, కృష్ణమూర్తి, శ్రీనివాస్ రెడ్డి, బాలకృష్ణ, పద్మావతి, అశోక్, శైలజ, చీకోటి చంద్రశేఖర్, రాజేందర్, రేణుక, పలువురున్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

ప్రో.జయశంకర్ జయంతిని ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాల సిద్దిపేటలో ఘనంగా నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ సీనియర్ నాయకులు జి. తిరుపతిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ వాదాన్ని ఐదు దశాబ్దాల పాటు ప్రజల్లో నిలబెట్టిన గొప్ప మహనీయుడు, తెలంగాణ సమాజానికి జరిగే అన్యాయాలని, దోపిడిని, అనచివేతను నిరంతరం వ్యతిరేకించి, ఉద్యమంగా మలిచిన మనిషి, గొప్ప ఉపాధ్యాయుడు అని అన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు గీతాదేవి, ఉపాధ్యాయులు వెంకటరమణ, శ్రీనివాస్, శ్రీదేవి, రాజ్ కుమార్, రామ్మోహన్ గౌడ్, ఎన్‌సీసీ ఆఫీసర్, పాఠశాల సిబ్బంది కనకయ్య, బాలవాని, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలో లాల్ కామన్, ముస్తాబాద్ చౌరస్తా వద్ద మున్సిపల్ కౌన్సిలర్, స్వర్ణకార సంఘం జిల్లా కన్వీనర్ ధర్మవరం బ్రహ్మం ఆధ్వర్యంలో జయశంకర్ చిత్ర పటానికి, విగ్రహంకు పూలమాలలు వేసి, జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంతరం ఆయన మాట్లాడుతూ సమైక్య పాలకుల కుట్రలను చేదించి, స్వరాష్ట్ర సాధనకు అలుపెరగని పోరాటం చేసి, రాష్ట్ర ఏర్పాటుకు మార్గం సుగమం చేసిన తెలంగాణ సిద్ధార్థకర్త జయశంకర్ అని అన్నారు. జయంతి సందర్భంగా బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములమై ఆయన ఆశయాలను పునరంకితం అవుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు తాటోజు బ్రహ్మం, నరసింహ చారి, నాగరాజు, పవన్, కేదారి, చిరంజీవి, మధు , నెమలి చారి, బ్రహ్మం, మూటకోడూర్ నరేందర్, అనంతోజు బాలకృష్ణ, సత్యం, మోహన్, కిషన్, భాను, సాయి, బుర్గోజు కృష్ణమూర్తి, చిన్న తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

జయశంకర్ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గ్యాదారి పరమేశ్వర్, కార్యదర్శి కోమండ్ల విక్రమ్ రెడ్డిలు ఆయన విగ్రహానికి పూలమాల వేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు కృష్ణమూర్తి, కలెక్టరేట్ యూనిట్ కార్యదర్శ నగేష్, సిద్దిపేట యూనిట్ అధ్యక్షులు శశిధర్, కృష్ణమూర్తి, సుమన్, సాయి, శ్రీధర్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, మల్లేశం, శ్రీనివాస్, ఆంజనేయులు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకిషన్ మాట్లడుతూ హైదరాబాద్ రాష్ట్రాన్ని, ఆంధ్ర రాష్ట్రంలో విలీనం చేయడాన్ని ప్రొఫెసర్ జయశంకర్ వ్యతిరేకించారని గుర్తు చేశారన్నారు. విద్యార్థులు, తదిలున్నారు.

నవ తెలంగాణ-మిరుదొడ్డి

తెలంగాణ ఉద్యమ నేత రాష్ట్ర వ్యవస్థాపకులు జయశంకర్ సార్ సేవలు మరువలేనివని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు అన్నారు. మంగళవారం మండల వ్యాప్తంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంతో పాటు అన్ని గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల వద్ద జయశంకర్ జయంతి వేడుకలను నిర్వహించారు. మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తొలి, మలి దశలో ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు జరుగుతున్న నష్టాన్ని ప్రజలకు వివరించి ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసిన సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. ఆయన చూపిన బాటలో యువత నడుచుకోవడంతోపాటు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బాలరాజు, లింగం, సత్యనారాయణ, రాజులు, బైరయ్య, రాధాకృష్ణ, బాబు పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

జయశంకర్ ఆశయాలను బీఆర్ఎస్, కేసీఆర్ విస్మరించారని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ అన్నారు. సిద్దిపేట పట్టణంలోని మూస్తాబాద్ చౌరస్తా వద్ద జయశంకర్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సాకి ఆనంద్, బుచ్చిరెడ్డి, రియాజ్, ఆలకుంట మహేందర్, సందీప్, ఎల్లం యాదవ్ , గోపికృష్ణ, కలిముద్దీన్, రియాజుద్దీన్, అజ్మత్, వహాబ్, ఇమ్రాన్, వంశీ, సాంబమూర్తి, రాజు రెడ్డి, అంజిరెడ్డి, గుర్రం శ్రీనివాసరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

















మర్కుక్ తహసీల్దార్, ఎస్ఐలను కలసిన బీజేపీ నాయకులు



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ తహసీల్దారుగా అరిఫా ఇటీవల బాధ్యతలు చేపట్టారు. మంగళవారం బీజేపీ మర్కుక్ మండలాధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి, మాజీ అధ్యక్షులు టి.రమేష్ గుప్తాలు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పూలగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సాయిరెడ్డి శంకర్ రెడ్డి, క్రాంతి, మొర్సు కిషోర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, సంజీవరెడ్డి, పుట్ట అంజనేయులు, కానమైన రాజు, నరేష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కృష్ణమూర్తి, తదితరులున్నారు.



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ నూతన ఎస్ఐగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఓ. దామోదర్ ను బీజేపీ మర్కుక్ మండలా ధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి, మాజీ అధ్యక్షులు టి.రమేష్ గుప్తాలు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సాయిరెడ్డి శంకర్ రెడ్డి, క్రాంతి, మొర్సు కిషోర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, సంజీవరెడ్డి, పుట్ట అంజనేయులు,కానమైన రాజు,నరేష్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, కృష్ణమూర్తి,తదితరులున్నారు

బాల్య మిత్రునికి అండగా నిలిచిన తోటి స్నేహితులు



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవ్‌పూర్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన ఉప్పరి నర్సింలు ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న 1999-2000 ఏడాది పదవ తరగతి బ్యాచ్‌కి చెందిన బాల్య మిత్రులందరు కలసి నర్సింలు కుటుంబానికి రూ.24 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. బాల్య మిత్రుని కుటుంబ సభ్యులను ఆదుకుంటామని అన్నారు

మర్కుక్ ఎస్ఐని కలసిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ నూతన ఎస్ఐగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఓ. దామోదర్‌ను బీఆర్ఎస్ నాయకులు కానుగంటి రాజిరెడ్డి మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నీర్గంటి నర్సింలు యాదవ్, తదితరులున్నారు.

ఘనంగా సీత్లా భవాని పండగ



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం గండిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పంచరాయితండా లో గిరిజనుల ఆరాధ్య దైవం సీత్లా భవాని పండగను తాజా మాజీ ఎంపీటీసీ బానోతు ప్రమీల సోమ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తండావాసులంతా కలిసి బంజారా వనదేవతలైన సీత్లా భవానికి మొక్కులు చెల్లించి, వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండాలని, పాడి పశువులను దాటించుకుంటూ అందరూ మొక్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో తండా నాయకులు బానోత్ సోమనాయక్, భూక్యా నరేష్, భూక్య బిక్షపతి, గుగులోతు వేణు, నునావత్ శ్రీను, గుగులోతు శ్రీను తండావాసులు పాల్గొన్నారు.